



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు







సంపుటి : 1 సంచిక : 289 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : ఒంగోలు సోమవారం 22 జూన్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE :289 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : ONGOLE MON 22 JUNE 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Ongole,Visakhapatnam,Kakinada,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur




## సీఎం చంద్రబాబును కలిసి కృతజ్ఞతలు తెలిపిన మెహర్ రమేశ్...

### కుమార్తె పెళ్లికి ఆహ్వానం

- ఏపీ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వైస్ చైర్మన్‌గా మెహర్ రమేశ్
- సీఎం చంద్రబాబును కలిసి కృతజ్ఞతలు తెలిపిన ప్రముఖ దర్శకుడు
- పవన్ కల్యాణ్ సిఫార్సుతోనే ఈ పదవి దక్కిందని వెల్లడి
- చంద్రబాబును ఏపీకి 'గాడ్‌ఫాదర్' అంటూ వ్యాఖ్య
- తన కుమార్తె వివాహానికి సీఎంను ఆహ్వానించిన మెహర్ రమేశ్

- మిగతా 2లో

## ఢిల్లీ చేరుకున్న నారా లోకేశ్... స్వాగతం పలికిన ఎంపీలు

- ఢిల్లీకి చేరుకున్న ఏపీ మంత్రి నారా లోకేశ్
- రిపబ్లిక్, ఇండియన్ ఎక్స్‌ప్రెస్ కాంక్లేవ్‌లలో పాల్గొననున్న లోకేశ్
- ఆయనకు ఘనంగా స్వాగతం పలికిన టీడీపీ ఎంపీలు
- ఏపీ విజన్, పెట్టుబడులపై ప్రసంగించనున్న మంత్రి

- మిగతా 2లో



# రెండేళ్ల పాలనపై ప్రోగ్రెస్ రిపోర్టులు...

## సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం

- ప్రభుత్వ విజయాలను, సాధించిన ప్రగతిని ప్రజలకు వివరించడమే లక్ష్యం
- గతంలో విడుదల చేసిన 7 శ్వేతపత్రాల తరహాలోనే ఈ నివేదికల రూపకల్పన
- రాష్ట్రాన్ని విధ్వంసం నుంచి అభివృద్ధి వైపు ఎలా నడిపించామో స్పష్టం చేయాలని సూచన
- అసత్య ప్రచారాలను వాస్తవాలతో తిప్పికొట్టాలని మంత్రులకు దిశానిర్దేశం



**పెన్ పవర్ డెస్క్:**రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా, ఈ రెండేళ్లలో సాధించిన విజయాలను ప్రజలకు తెలియజేసే ందుకు 'ప్రోగ్రెస్ రిపోర్ట్స్' విడుదల చేయా లని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను, మంత్రులను ఆదేశించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ఎలా అభివృద్ధి పథంలోకి నడిపించారో ఈ నివేదికల ద్వారా ప్రజలకు వివరించాలని ఆయన స్పష్టం చేశారు. సోమవారం తన క్యాంపు కార్యాలయంలో మంత్రులు, ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో చంద్రబాబు ఈ కీలక ఆదేశాలు జారీ చేశారు. 2024లో అధికారంలోకి వచ్చిన వెంటనే గత వైసీపీ ప్రభుత్వ పాలనపై ఏడు అంశాల్లో శ్వేతపత్రాలు విడుదల చేసిన సంగతి తెలిసిందే. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, పోలవరం ప్రాజెక్టు, అమరావతి రాజధాని, విద్యుత్, శాంతిభద్రతలు, మైనింగ్, ఎక్సైజ్ వంటి అంశాలపై వాస్తవ పరిస్థితులను ఆ శ్వేతపత్రాల ద్వారా ప్రజల ముందు ఉంచారు. ఇప్పుడు ఆ శ్వేతపత్రాలకు కొనసాగింపుగా ఈ 'ప్రోగ్రెస్ రిపోర్ట్స్' ఉండాలని సీఎం సూచించారు. వివిధ శాఖల్లో వచ్చిన మార్పులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు,

- మిగతా 2లో



## విస్తరించిన ఉపరితల ఆవర్తనం.. సురక్షిత ప్రాంతాలకు వెళ్లండి

**పెన్ పవర్ డెస్క్:**రాయలసీమ, దాని పరిసర ప్రాంతాలపై ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉందని, అలాగే ఛత్తీస్‌గఢ్ నుండి తెలంగాణ వరకు ద్రోణి కొనసాగుతుందని విపత్తుల నిర్వహణ

- మిగతా 2లో



## అంతా బూటకం.. రైతులను మోస్తున్నారు

**పెన్ పవర్ డెస్క్:** పీఎమ్ కిసాన్ – అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేసి రైతులకు తాము అండగా ఉంటామని ప్రభుత్వం ప్రకటించింది. అయితే అందంతా

- మిగతా 2లో

## విజయవాడ యువకుడు సాయికృష్ణ కేసు.. దర్యాప్తునకు సిట్ ఏర్పాటు



**పెన్ పవర్ డెస్క్:**విజయవాడలో సంచలనం సృష్టించిన యువకుడి కస్టడీ మృతి ఆరోపణల కేసు దర్యాప్తును ప్రభుత్వం వేగవంతం చేసింది. 25 ఏళ్ల గాదె సాయికృష్ణ అదృశ్యం, కస్టడీ మృతి ఆరోపణలపై విచారణ జరిపేందుకు ఏపీ పోలీస్ శాఖ ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేసింది. శాంతిభద్రతల

- మిగతా 2లో

## నీట్ బాగా టఫ్.. భారీగా తగ్గనున్న కటాఫ్

- జేఈఈ అడ్వాన్స్ స్థాయిలో ఫిజిక్స్
- ర్యాంకులు తగ్గుతాయన్న ఆందోళనలో అభ్యర్థులు
- మార్కులు తగ్గినా ర్యాంకులు బాగానే వస్తాయంటున్న నిపుణులు

- మిగతా 2లో





## మరింత తీవ్రంగా దాడి చేస్తాం... ఇరాన్ కు ట్రంప్ మరోసారి వార్నింగ్

- లెబనాన్‌లోని అనుకూల గ్రూపులను అదుపు చేయాలని ఇరాన్‌కు ట్రంప్ హెచ్చరిక
- లేదంటే గత వారం కంటే తీవ్రమైన దాడులు తప్పవని స్పష్టం
- ఇరు దేశాల మధ్య స్విట్జర్లాండ్‌లో చర్చలు జరుగుతున్న వేళ ఈ పరిణామం
- చర్చల్లో ఇరాన్ అణు కార్యక్రమం, కాల్పుల విరమణపై దృష్టి
- ఇజ్రాయెల్, హిజ్బుల్లా మధ్య ఘర్షణలతో ఒప్పందం అమలులో సవాళ్లు

**పెన్ పవర్ డెస్క్:**ఒకవైపు అమెరికా, ఇరాన్ మధ్య స్విట్జర్లాండ్‌లో కీలక చర్చలు జరుగుతుండగానే, మరోవైపు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు తీవ్రస్థాయిలో హెచ్చరికలు జారీ చేశారు. లెబనాన్‌లోని ఇరాన్ అనుకూల గ్రూపుల కార్యకలాపాలను తక్షణం నిలిపివేయాలని, లేదంటే గత వారం కంటే మరింత తీవ్రమైన సైనిక ద
చర్య తప్పదని ఆదివారం స్పష్టం చేశారు. ఈ మేరకు తన ట్రూత్ సోషల్ ఖాతాలో ట్రంప్ ఒక పోస్ట్ చేశారు. "లెబనాన్‌లో ఇబ్బందులు సృష్టిస్తున్న తమ ప్రాక్సీ గ్రూపులను ఇరాన్ వెంటనే ఆపాలి. అలా చేయని పక్షంలో, మేం గత వారం కంటే ఈసారి చాలా గట్టిగా ఇరాన్‌పై దాడి చేస్తాం" అని ఆయన పేర్కొన్నారు. ఇరాన్ అణు కార్యక్రమం, ఇటీవల కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం

- మిగతా 2లో

## ముంబైలో మళ్లీ కరోనా కేసుల కలకలం!

- ముంబైలో విజృంభిస్తున్న కోవిడ్, స్వైన్ ఫ్లూ కేసులు
- రుతుపవనాల ఆలస్యంతో శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల పెరుగుదల
- తీవ్ర జ్వరం, దగ్గు లక్షణాలతో ఆసుపత్రులకు పోటెత్తుతున్న రోగులు
- యాంటీబయాటిక్స్ వాడొద్దని, జాగ్రత్తలు పాటించాలని వైద్యుల సూచన

**పెన్ పవర్ డెస్క్:**రుతుపవనాల రాక ఆలస్యం కావడంతో ముంబై నగరం వైరల్ వ్యాధుల గుప్పిట్లో చిక్కుకుంది. ముఖ్యంగా గత కొన్ని వారాలుగా కోవిడ్–19, స్వైన్ ఫ్లూ , ఇన్ఫ్లుయెంజా వంటి శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల కేసులు గణనీయంగా పెరిగాయి. దీంతో నగరంలోని ప్రభుత్వ,

- మిగతా 2లో





## బొగ్గు మాయం కాలేదు.. ఆరోపణలు నిరాధారం

### సింగరేణి యాజమాన్యం

- రూ.1,600 కోట్ల బొగ్గు కుంభకోణం ఆరోపణలను ఖండించిన సింగరేణి
- బొగ్గు ఉత్పత్తి, రవాణాలో పూర్తి పారదర్శకత ఉందని స్పష్టం
- 40 లక్షల టన్నుల బొగ్గు మాయమైందన్న వార్తల్లో నిజం లేదని ప్రకటన
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి లేఖతో తెరపైకి వచ్చిన బొగ్గు గల్లంతు ఆరోపణలు
- అత్యాధునిక టెక్నాలజీతో నిరంతరం పర్యవేక్షణ జరుగుతోందని వివరణ

- మిగతా 2లో

## తమిళనాడులో ఘోర ప్రమాదం... అమ్మోనియా వాయువు లీకై ఏడుగురి మృతి



- తమిళనాడు సీఫుడ్ కంపెనీలో అమోనియా గ్యాస్ లీక్
- ఈ దుర్ఘటనలో ఏడుగురు కార్మికుల మృతి
- 74 మందికి పైగా తీవ్ర అస్వస్థత, పలువురి పరిస్థితి విషమం
- యూనిట్‌లో వాల్వ్ ఫెయిల్ కావడం వల్లే ప్రమాదం
- ఘటనపై పూర్తిస్థాయి విచారణకు జిల్లా కలెక్టర్ ఆదేశం

- మిగతా 2లో




## వైసీపీ బీఆర్ఎస్... సేమ్ టూ సేమ్ !

ఏపీలో వైసీపీ కానీ తెలంగాణాలో బీఆర్ఎస్ కానీ సేమ్ టూ సేమ్ గా వ్యవహరిస్తున్నాయా అంటే జవాబు అవును అనే వస్తోంది. ఈ రెండు పార్టీలు ప్రస్తుతం ప్రతిపక్షంలో ఉన్నాయి. ఈ పార్టీలు అధికారంలో ఉన్నపుడు స్నేహ సంబంధాలను బాగా నెరిపేవి అని అప్పట్లో ప్రచారం సాగింది. కేసీఆర్ జగన్ ఇద్దరూ మంచి దోస్తులు గా రెండు తెలుగు రాష్ట్రాలలో వ్యవహరించారు అని కూడా అంతా చెప్పుకున్నారు. ఇక ఒకేసారి రెండు పార్టీలు విపక్షంలోకి వచ్చాయి. అయితే ఈ రెండు పార్టీల అధినాయకులు చేస్తున్న ప్రకటనలు కానీ వారు ఆలోచనలు కానీ వారి వైఖరి కానీ ఒకేలా ఉండడమే చర్చనీయాంశంగా ఉంది.

చాతీఊఅటఅఝ్రీ ×త్వశ్రీఅస్త్రవఅఎవ బంవం

**అసెంబ్లీకి దూరంగా :**

కేసీఆర్ 2023లో ఓటమి పాలు అయిన దగ్గర నుంచి అసెంబ్లీకి దూరంగానే ఉంటూ వస్తున్నారు. అక్కడ సగం పాలన పూర్తి అయింది కానీ కేసీఆర్ అసెంబ్లీకి అయితే వెళ్ళింది లేదని అంటున్నారు. ఆయన మళ్లీ సీఎం గానే అసెంబ్లీ ముఖం చూడాలని అనుకుంటున్నారు అని చెబుతారు. ఇక ఏపెలో చూసినా జగన్ ధోరణి కూడా అలాగే ఉంది. ఆయన కూడా అసెంబ్లీకి దూరం పాటిస్తున్నారు. ఏపీలో కూటమి పాలన రెండేళ్ళు పూర్తి అయింది. కానీ జగన్ అసెంబ్లీకి వెళ్ళింది లేదు, మిగిలిన కాలంలో వెళ్తారు అన్న గ్యారంటీ కూడా లేదని అంటున్నారు.

**విరుచుకుపడడంలోనూ :**

ఇష్యూ ఏది అయినా విరుచుకుని పడడంతో అటు వైసీపీ కానీ ఇటు బీఆర్ఎస్ కానీ ఒకే తీరున ఉంటాయని కూడా అంటున్నారు. ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తూ గట్టిగానే పోరాటం చేయడంతో ఈ రెండు పార్టీలు ముందున్నాయి. అదే విధంగా ఈ పార్టీల కీలక నేతలు పాదయాత్రకు కూడా ఆలోచిస్తున్నారు. జగన్ కేటీఆర్ దాదాపుగా ఒకే సమయంలో పాదయాత్రకు శ్రీకారం చుడతారు అని కూడా అంటున్నారు. ఈ విధంగా జనాలకు చేరువ కావాలన్నది వారి ఆలోచన అని కూడా చెబుతున్నారు.

**మేమొస్తామంటూనే అలా :**

ఇక చూస్తే అన్యాయం జరిగింది అని ఎవరైనా బాధితులు మొర పెట్టుకుంటే వారికి తక్షణ ఉపశమనం కలిగిస్తేనే సంతోషిస్తారు. కానీ ఈ పార్టీల నాయకులు మాత్రం మేము అధికారంలోకి వస్తున్నాం అంతవరకూ ఓపిక పట్టు అని చెబుతున్నారు. ఏపీలో జగన్ అయితే ఈ విషయంలో మరో మూడేళ్ళు కళ్ళు మూసుకుంటే చాలు వచ్చేది వైసీపీనే అపుడు కచ్చితంగా న్యాయం చేసి తీరుతామని భరోసా ఇస్తున్నారు. ఇపుడు అదే మాట బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా అనడమే విశేషం. తాజాగా ఆయన ఒక ప్రకటన చేశారు. తెలంగాణాలో రైతులు ఎవరూ తొందరపడి ఆత్మహత్యలు చేసుకోవద్దు అని కూడా కోరారు. రెండేళ్ల పాటు ధైర్యంగా ఉండాలని సూచించారు. వచ్చేది కేసీఆర్ ప్రభుత్వం కాబట్టి రైతులకు పూర్తి న్యాయం చేస్తామని అంటున్నారు.

**ప్రతిపక్షం అంటే :**

ప్రతిపక్షాలు గతంలో తీసుకున్న వైఖరి వేరే విధంగా ఉండేదని చెబుతారు. ప్రభుత్వాన్ని వారు తమ ఉద్యమాల ద్వారా గడగడలాడించే వారు సమస్యలకు ప్రభుత్వం నుంచి పరిష్కారాలు రాబట్టేవారు. ఇపుడు ఆ పరిస్థితి పోయిందా అన్న చర్చ వస్తోంది. ప్రతిపక్షం అయితే తాము ఎంతగా మొత్తుకున్నా ప్రభుత్వం వినదు కాబట్టే తాము వస్తేనే న్యాయం చేస్తామని చెబుతున్నామని అంటోంది. ఇక అధికార పక్షాలు అయితే తాము ఏదైనా మేలు చేస్తే అది విపక్షం ఖాతాలోకి పోతుందేమో అని చేయడం మానుకుంటున్నాయి. ఈ విచిత్రమైన రాజకీయంలో ఎవరి ఓడినా సరే పోరాటాలు సంగతి పక్కన పెడితే మళ్లీ తాము అధికారంలోకి వస్తేనే చేస్తామని చెప్పడం పరిపాటిగా మారుతుందా అన్న సందేహాలు అయితే వస్తున్నాయి.

## అంతా బూటకం.. రైతులను మోస్తున్నారు

- మొదటి పేజి తరువాయి

మోసమని మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి కొట్టిపారేశారు. రైతుల ను మోసం చేయడంలో సీఎం చంద్రబాబు రికార్డులను ఆయనే తిరగరాశారని ఎద్దేవా చేశారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ మోసమేనని మండిపడ్డారు. తాము మేనిఫెస్టోలో చెప్పినదాని కంటే ఎక్కువే చేశామని తెలిపారు. 53.58 లక్షల మందికి రైతుల భరోసా అందించామని చెప్పారు. కరోనా సమయంలోనూ వెనక్కి తగ్గలేదన్నారు. పీఎం కిసాన్ యోజనకు అదనంగా రూ. 20 వేలు ఇస్తామని మాట తప్పారని తెలిపారు. పథకం నుంచి 7 లక్షల మందిని తొలగించారని చెప్పారు. కౌలు రైతులు, గిరిజనులకు మొండిచెయ్యి చూపారని జగన్ విమర్శించారు. ఒక్క పంటకు సైతం గిట్టుబాటు ధర కల్పించలేదన్నారు. ధరల స్థిరీకరణ నిధికి ఎగనామం పెట్టారని చెప్పారు. ఫీడ్ ధరలు పెంచి ఆక్వా రైతుల ను నట్టేట ముంచారని జగన్ ఆరోపించారు.

## విస్తరించిన ఉపరితల ఆవర్తనం.. సురక్షిత ప్రాంతాలకు వెళ్లండి

- మొదటి పేజి తరువాయి

సంస్థ పేర్కొంది. వీటి ప్రభావంతో నేడు మేఘవృతమైన వాతావరణంతో పాటు చెదురుమదురుగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని సూచించింది. బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ సూచించారు. సోమవారం శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు, రాయలసీమ జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. అలాగే మిగతా జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.ఈదురుగాలులు, ఉరుములతో వర్షం పడే సమయంలో ప్రజలు చెట్ల క్రింద, భారీ హోర్డింగ్స్ వద్ద నిలబడొద్దని సూచించారు. వర్షపు గాలుల వల్ల ఎక్కడైనా విద్యుత్ వైర్లు తెగిపడి ఉంటే వాటిని గమనిస్తూ వీలైనంత దూరంగా ఉండాలన్నారు. ఆకాశం మేఘావృతమై ఉరుములు వినిపించిన వెంటనే పొలాల్లో పనిచేసే రైతులు, శ్రామికులు, పశుకాపరులు మరింత అప్రమత్తంగా ఉండి సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలన్నారు

# నీట్ బాగా టఫ్.. భారీగా తగ్గనున్న కటాఫ్

దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన నీట్ 2026 రీ-ఎగ్జామినేషన్ ముగిసింది. అయితే ఈసారి పేపర్ సరళిపై విద్యార్థులు, సబ్జెక్టు నిపుణుల నుంచి మిశ్రమ స్పందన లభిస్తోంది. ముఖ్యంగా ఈ ఏడాది మే3న జరిగిన పేపర్ తో పోలిస్తే ఈసారి క్వశ్చన్ పేపర్ చాలా కఠినంగా వచ్చిందని, దీనివల్ల కటాఫ్ మార్కులు భారీగా తగ్గే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఓ ప్రముఖ సబ్జెక్టు నిపుణుడు విశ్లేషించిన వివరాల ప్రకారం.. ఈసారి పపీక్షలో లెవెల్-3 కింద అడిగిన అత్యంత కఠినమైన ప్రశ్నలే దాదాపు 16 వరకు వచ్చాయి. లెవెల్-0 లో కేవలం 2 ప్రశ్నలు, లెవెల్-1 లో 10 ప్రశ్నలు మాత్రమే వచ్చాయని ఆయన పేర్కొన్నారు. దీనిని బట్టి పేపర్ ఏ స్థాయిలో కఠినంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.

అత్యంత కఠినంగా ఫిజిక్స్..

గత 2025 మే పరీక్షతో పోలిస్తే కొంత నయమే అనిపించినప్పటికీ, మొన్న మే 3వ తేదీన జరిగిన 2026 మొదటి విడత పరీక్షతో పోలిస్తే మాత్రం ఈ రీ-ఎగ్జామ్ ఫిజిక్స్ పేపర్ చాలా కఠినంగా వచ్చిందని విద్యార్థులు చెబుతున్నారు. ఐఐటీ ఎంట్రన్స్ పరీక్షలైన జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్ స్థాయిలో ప్రాబ్లమ్ ఓరియెంటెడ్ ప్రశ్నలు ఇవ్వడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. 2025 నీట్ పరీక్షతో పోల్చితే ఈసారి కెమిస్ట్రీ పేపర్ అత్యంత కఠినంగా మారింది. కొన్ని ప్రశ్నలు ఫిఫ్టీ ఫిఫ్టీ స్థాయిలో ఉన్నప్పటికీ, ఫిజిక్స్ తరహాలోనే కెమిస్ట్రీలో కూడా ప్రాబ్లమ్ ఓరియెంటెడ్ ప్రశ్నలు ఎక్కువగా రావడంతో విద్యార్థులు సమాధానాలు గుర్తించడానికి తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. పేపర్ టఫ్గా రావడంతో చాలా మంది విద్యార్థులు తీవ్ర ఆందోళనకు, నిరాశకు గురైనట్లు తెలుస్తోంది. 2025 పేపర్తో పోలిస్తే బయాలజీ కొంత సులభంగానే ఉన్నప్పటికీ.. మే 2026 పరీక్షతో పోలిస్తే దాదాపు అదే స్థాయిలో సమతూకంగా వచ్చింది. బాటనీ, జువాలజీ విభాగాల్లో ప్రశ్నలు విద్యార్థులను కాస్త ఊరటనిచ్చాయి. ఏ విద్యార్థులైతే టైమ్ మేనేజ్ చేసుకుంటూ బయోసైన్స్ బాగా రాస్తారో, వాళ్లకే మంచి ర్యాంకులు డిసైడ్ అవుతాయని నిపుణులు చెప్తున్నారు.

**భారీగా తగ్గనున్న కటాఫ్..**

ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టులు రెండూ తీవ్రమైన సవాల్ విసరడంతో విద్యార్థులు ఒత్తిడికి లోనవుతున్నారు. గతంలో 720/720 మార్కులు సాధించిన రికార్డులు ఉన్నప్పటికీ, ఈసారి మాత్రం బైకి బై మార్కులు వచ్చే అవకాశం అస్సలు లేదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. నెగిటివ్ మార్కుల ప్రభావం ఈసారి ఫలితాలపై ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. అయితే, పేపర్ కఠినంగా వచ్చినప్పుడు అది అందరికీ వర్తిస్తుంది కాబట్టి తల్లిదండ్రులు, విద్యార్థులు అస్సలు బాధపడాల్సిన అవసరం లేదని నిపుణులు పేర్కొన్నారు. 2025 నాటి కటాఫ్ మార్కులతో పోలిస్తే ఈసారి నీట్-2026 రీ-ఎగ్జామ్ కటాఫ్ మార్కులు భారీగా కిందికి దిగివచ్చే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. గతంలో 450-460 మార్కులు వస్తేనే సీటు వస్తుందనుకున్న చోట, ఈసారి 420 మార్కులు వచ్చినా మెడికల్ సీటు సాధించే అవకాశం ఉంటుందని నిపుణులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. మార్కులు తగ్గొచ్చు కానీ, ర్యాంకులు మాత్రం తగ్గవని వారు సూచిస్తున్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని నిపుణులు స్పష్టం చేశారు. తల్లిదండ్రులు పిల్లలను ఎట్టి పరిస్థితుల్లోనూ బాధపెట్టవద్దని, రద్దయిన పేపర్ బాగా రాసి ఇప్పుడు సరిగ్గా రాయలేదని ఒత్తిడికి గురిచేయకూడదని, మంచి ఫలితాలనే ఆశిద్దామని మెడికో పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మల్లోజు సత్యనారాయణ తెలిపారు.

**పరీక్షా కేంద్రాల్లో విద్యార్థుల ఇబ్బందులు - తొలిసారి కొత్త నిబంధనలు**

మరోవైపు కొన్ని పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు ఇబ్బందులు తప్పలేదు. థంబ్ ఇంప్రెషన్ సరిగ్గా పడకపోవడం, ఐరిష్ బాగోలేదని ఫొటోలు, సంతకాల పేరుతో విద్యార్థుల సమయం వృథా చేయడంతో విద్యార్థులు తీవ్ర ఒత్తిడికి గురయ్యారు. పరీక్ష ప్రారంభమైన తర్వాత కూడా సంతకాలు పెట్టాలంటూ కొన్ని సెంటర్లలో సిబ్బంది ఇబ్బంది పెట్టారని విద్యార్థులు వాపోయారు. అయితే, ఈసారి విద్యార్థుల డిమాండ్ మేరకు తొలిసారిగా పరీక్షా కేంద్రాల్లో పవర్ కట్ సమస్యలు రాకుండా జనరేటర్లను అందుబాటులో ఉంచారు. అలాగే ప్రతి క్లాస్ రూమ్లోనూ వాల్ క్లాక్ (గోడ గడియారం) ఉండాలనే నిబంధనను ఈసారి వంద శాతం అమలు చేయడం విద్యార్థులకు కొంత మేలు చేకూర్చింది.

## బొగ్గు మాయం కాలేదు.. ఆరోపణలు నిరాధారం

సింగరేణిలో రూ.1,600 కోట్ల విలువైన భారీ బొగ్గు కుంభకోణం జరిగిందంటూ వస్తున్న ఆరోపణలను సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్ సీసీఎల్) తీవ్రంగా ఖండించింది. సుమారు 40 లక్షల టన్నుల బొగ్గు మాయమైందన్న వార్తల్లో ఎలాంటి వాస్తవం లేదని ఆదివారం ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. బొగ్గు ఉత్పత్తి, నిల్వ, రవాణా, విక్రయాల వరకు ప్రతి దశ పూర్తి పారదర్శకంగా, అత్యాధునిక సాంకేతిక వ్యవస్థల పర్యవేక్షణలో జరుగుతుందని తెలిపింది.సింగరేణిలో 40 లక్షల టన్నుల బొగ్గు గల్లంతైందని, దీనిపై తక్షణమే విచారణ జరపాలని కోరుతూ కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ఇటీవలే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. ఈ లేఖతో పాటు, ప్రతిపక్ష బీఆర్ఎస్ కూడా ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేయడంతో ఈ అంశం చర్చనీయాంశమైంది. ఈ నేపథ్యంలోనే సింగరేణి యాజమాన్యం వివరణ ఇచ్చింది.గనుల్లో బొగ్గు వెలికితీసిన క్షణం నుంచి వినియోగదారుడికి చేరే వరకు ప్రతి అంశం డిజిటల్గా నమోదవుతుందని కంపెనీ వివరించింది. సుమారు 85 శాతం బొగ్గు రైళ్ల ద్వారా, మిగిలిన 15 శాతం రోడ్డు మార్గంలో రవాణా అవుతుందని, శాప్ (ఎస్ఏపీ) ఆధారిత ఇంటిగ్రేటెడ్ సిస్టమ్ ద్వారా బొగ్గు కేటాయింపులు జరుగుతాయని పేర్కొంది. రోడ్డు మార్గంలో వెళ్లే ప్రతి వాహనాన్ని ఎలక్ట్రానిక్ వే-బ్రిడ్జ్ల వద్ద తూకం వేస్తామని, ఆర్ఎఫ్ఐడీ ఆధారిత బూమ్ బారియర్లు, జీపీఎస్ ట్రాకింగ్ ద్వారా వాహనాల కదలికలను పర్యవేక్షిస్తామని అధికారులు తెలిపారు. సీసీటీవీ కెమెరాలు, ఆర్ఎఫ్ఐడీ వ్యవస్థలు, చెక్పోస్టులు, ఫ్లయింగ్ స్క్వాడ్ల వంటి బహుళస్థాయి భద్రతా వ్యవస్థ పటిష్టంగా ఉందని యాజమాన్యం స్పష్టం చేసింది. ఇంతటి కట్టుదిట్టమైన భద్రత మధ్య బొగ్గు దొంగతనం లేదా మాయం కావడానికి ఆస్కారమే లేదని, ఈ ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని కొట్టిపారేసింది. తెలంగాణ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వానికి 51:49 వాటాలు ఉన్న సింగరేణి సంస్థలో ఈ ఆరోపణలు కలకలం రేపాయి.

## ఢిల్లీ చేరుకున్న నారా లోకేశ్... స్వాగతం పలికిన ఎంపీలు

ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ దేశ రాజధాని ఢిల్లీ పర్యటనకు వెళ్లారు. జాతీయ స్థాయిలో రెండు ప్రముఖ మీడియా సంస్థలు నిర్వహించే సదస్సులలో పాల్గొనేందుకు ఆయన ఆదివారం ఢిల్లీ చేరుకున్నారు. విమానాశ్రయంలో ఆయనకు టీడీపీ ఎంపీలు సాదరంగా స్వాగతం పలికారు.వివరాల్లోకి వెళితే, రిపబ్లిక్ టీవీ మరియు ఇండియన్ ఎక్స్ప్రెస్ సంస్థలు రేపు (జూన్ 22) నిర్వహించనున్న వేర్వేరు కాంక్లేవ్లలో మంత్రి లోకేశ్ పాల్గొని ప్రసంగించనున్నారు. ఈ సదస్సుల ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దార్శనికతను, పాలన విధానాలను జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు ఆయన సిద్ధమయ్యారు.

ఈ కార్యక్రమాలలో ముఖ్యంగా 'ఏపీ విజన్', రాష్ట్రంలో వ్యాపార అనుకూల వాతావరణం (స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్), గత రెండేళ్ల కూటమి ప్రభుత్వ పాలనలో సాధించిన ప్రగతి వంటి అంశాలపై

లోకేశ్ మాట్లాడనున్నారు. రాష్ట్రానికి కొత్త పెట్టుబడులను ఆకర్షించడం లక్ష్యంగా ఈ వేదికలను ఆయన ఉపయోగించుకోనున్నారు. ఈ పర్యటన ద్వారా ఏపీ ప్రభుత్వ ప్రాధాన్యతలను జాతీయ స్థాయిలో వివరించనుండటం ప్రాధాన్యత సంతరించుకుంది.

## సీఎం చంద్రబాబును కలిసి కృతజ్ఞతలు తెలిపిన మెహర్ రమేశ్...

ప్రముఖ సినీ దర్శకుడు మెహర్ రమేశ్కు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో కీలక పదవి లభించడం తెలిసిందే. ఏపీ రాష్ట్ర ఫిల్మ్, టీవీ, థియేటర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఌఞాఖీఒఱఙ) వైస్ చైర్మన్గా ఆయనను ఏపీలోని కూటమి ప్రభుత్వం ఇటీవల నియమించింది. ఈ నేపథ్యంలో మెహర్ రమేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ భేటీ అనంతరం మెహర్ రమేశ్ సోషల్ మీడియా ద్వారా తన ఆనందాన్ని పంచుకున్నారు. తనకు ఈ అవకాశం కల్పించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తన పేరును ప్రతిపాదించి, మద్దతు ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబును 'ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గాడ్ఫాదర్' అంటూ మెహర్ రమేశ్ అభివర్ణించారు.

రాష్ట్రంలో చలనచిత్ర, టీవీ, నాటక రంగాల అభివృద్ధికి ఈ కార్పొరేషన్ (ఌఞాఖీఒఱఙ) పనిచేస్తుంది. ఈ కీలక బాధ్యతను తనకు అప్పగించడం పట్ల మెహర్ రమేశ్ సంతోషం వ్యక్తం చేశారు. ఇదే సమయంలో, తన కుమార్తె వివాహానికి హాజరుకావాల్సిందిగా ముఖ్యమంత్రి చంద్రబాబును ఆయన వ్యక్తిగతంగా ఆహ్వానించారు.

## మరింత తీవ్రంగా దాడి చేస్తాం... ఇరాన్ కు ట్రంప్ మరోసారి వార్నింగ్

- మొదటి పేజి తరువాయి

అమలు, లెబనాన్ సహా ఇతర ప్రాంతీయ భద్రతా అంశాలపై చర్చించేందుకు అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ స్విట్జర్లాండ్కు చేరుకున్న సమయంలోనే ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.ఇరు దేశాల మధ్య ఈ నెల ప్రారంభంలో ఒక అవగాహన ఒప్పందం కుదిరింది. అణు అంశాలు, హార్ముజ్ జలసంధి, లెబనాన్తో సహా పలు ప్రాంతాల్లో కాల్పుల విరమణపై 60 రోజుల పాటు చర్చలు జరపాలని ఇందులో నిర్ణయించారు. అయితే, దక్షిణ లెబనాన్లో ఇజ్రాయెల్ దళాలు, హిజ్బుల్లా మధ్య మళ్లీ ఘర్షణలు చెలరేగడంతో స్విస్ చర్చలు ఆలస్యమయ్యాయి.లెబనాన్లో కాల్పుల విరమణను కాపాడే ప్రయత్నాలపై ఉపాధ్యక్షుడు వాన్స్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఇలాంటి ఒప్పందాల అమలులో కొన్ని ఇబ్బందులు సహజమేనని, పరిస్థితి సున్నితంగా

ఉందని అంగీకరించారు. అధ్యక్షుడు ట్రంప్ తమకు పూర్తి అధికారాలు ఇచ్చారని వెల్లడించారు. ఇరాన్ అణ్వాయుధాలపై ఆశలు వదులుకుంటేనే అమెరికాతో సత్సంబంధాలు ఏర్పడతాయని స్పష్టం చేశారు. శాశ్వత కాల్పుల విరమణకు ట్రంప్ కట్టుబడి ఉన్నారని వాన్స్ ఉద్ఘాటించారు. కాగా, ట్రంప్ తాజా హెచ్చరికలపై ఇరాన్ నుంచి తక్షణమే ఎలాంటి స్పందన రాలేదు.

## రెండేళ్ల పాలనపై ప్రోగ్రెస్ రిపోర్టులు...

- మొదటి పేజి తరువాయి

పాలనా సంస్కరణలను సమగ్రంగా ఇందులో పొందుపరచాలన్నారు. ప్రభుత్వంపై వస్తున్న అసత్య ప్రచారాలను (ఫేక్ న్యూస్) తిప్పికొట్టేందుకు, వాస్తవాలను ప్రజల ముందు ఉంచి రాష్ట్రాన్ని ఎలా గాడిన పెట్టారో స్పష్టంగా తెలియజేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ నివేదికల ద్వారా రెండేళ్ల ప్రభుత్వ పనితీరును ప్రజలకు సమర్థవంతంగా చేరవేయడమే లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

## విజయవాడ యువకుడు సాయికృష్ణ కేసు.. దర్యాప్తునకు సిట్ ఏర్పాటు

- మొదటి పేజి తరువాయి

విభాగం ఇన్స్పెక్టర్ జనరల్ (ఐజీ) ఎం. రవి ప్రకాశ్ ఈ సిట్కు నేతృత్వం వహించనున్నారు.ఈ ప్రత్యేక దర్యాప్తు బృందంలో పశ్చిమ గోదావరి ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మీ, అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్ సభ్యులుగా ఉంటారని, బాపట్ల జిల్లా అదనపు ఎస్పీ ఎల్. సుధాకర్ను దర్యాప్తు అధికారిగా నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. విచారణను వేగంగా పూర్తి చేసేందుకు అవసరమైన సిబ్బందిని, సాంకేతిక, ఫోరెన్సిక్ సహకారాన్ని పోలీస్ శాఖలోని వివిధ విభాగాల నుంచి తీసుకునేందుకు సిట్కు పూర్తి అధికారాలు కల్పించారు.ఈ కేసులో ప్రధాన ఆరోపణలు ఎదుర్కొంటున్న కృష్ణలంక పోలీస్ స్టేషన్ సస్పెండెడ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ (సీఐ) నాగరాజు చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. అక్రమ నిర్బంధం, హత్య, సాక్ష్యాల ధ్వంసం వంటి ఆరోపణలపై సిట్ దర్యాప్తు చేయనుంది. మృతుడు సాయికృష్ణ తల్లి గాదె విజయలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు జూన్ 19న సీఐ నాగరాజుపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్లు 127(4), 127(6), 103(1), 238 కింద కేసు నమోదు చేశారు. సింగ్ నగర్లోని ఆయన నివాసంలో టాస్క్ ఫోర్స్ పోలీసులు విచారణ జరుపుతున్నారు. విచారణ అనంతరం నాగరాజును అరెస్ట్ చేసే అవకాశం ఉంది.

**అసలేం జరిగింది?**

విచారణ పేరుతో మే 9న తన కుమారుడిని పోలీసులు తీసుకెళ్లారని, అప్పటి నుంచి అతను తిరిగి రాలేదని తల్లి విజయలక్ష్మి ఆరోపిస్తున్నారు. కస్టడీలో చిత్రహింసలకు గురి చేసి, కొట్టి చంపేశారని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ క్రమంలో ఆమె హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేయగా, జూన్ 15న సాయి కృష్ణను కోర్టులో హాజరుపరచాలని పోలీసులను న్యాయస్థానం ఆదేశించింది. పోలీసులు విఫలం కావడంతో గడువును జూన్ 29కి పొడిగించింది.ఈ ఘటనపై స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జూన్ 17న సీనియర్ ఐపీఎస్ అధికారితో దర్యాప్తునకు ఆదేశించడమే కాకుండా సీఐ నాగరాజును తక్షణమే సస్పెండ్ చేయాలని ఉత్తర్వులు జారీ చేశారు. దర్యాప్తు బృందాలు ఇప్పటికే విజయలక్ష్మి, ఇతరుల వాంగ్మూలాలను నమోదు చేసి, సీసీటీవీ ఫుటేజీని, ఇతర సాంకేతిక ఆధారాలను సేకరించాయి. సాయికృష్ణను చంపి దహనం చేశారని తల్లి ఆరోపించిన నేపథ్యంలో కృష్ణలంకలోని శ్మశానవాటికలో మే 23 నుంచి 26 మధ్య దహనం చేసిన అనాథ శవాల రికార్డులను కూడా అధికారులు పరిశీలిస్తున్నారు. మరోవైపు మే 1 నుంచి జూన్ 1 వరకు కృష్ణలంక పోలీస్ స్టేషన్ సీసీటీవీ ఫుటేజీని, సాయి కృష్ణ, అతని తల్లి మొబైల్ ఫోన్ల కాల్ డేటా రికార్డులను భద్రపరచాలని న్యాయస్థానం పోలీసులను ఆదేశించింది.

## ముంబైలో మళ్లీ కరోనా కేసుల కలకలం!

- మొదటి పేజి తరువాయి

ప్రైవేట్ ఆస్పత్రులు రోగులతో కిటకిటలాడుతున్నాయి.

తీవ్ర జ్వరం, ఒళ్లు నొప్పులు, దగ్గు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలతో బాధపడుతూ అనేకమంది వైద్యులను ఆశ్రయిస్తున్నారు. దాదాపు నెల రోజుల పాటు స్వైన్ ఫ్లూ కేసులు అధికంగా నమోదు కాగా, గత వారం నుంచి కోవిడ్ కేసులు మళ్లీ పుంజుకున్నాయని వైద్యులు చెబుతున్నారు. బ్రీచ్ క్యాండీ వంటి ఆస్పత్రుల్లోని ల్యాబ్లలో ప్రతిరోజూ 7కు పైగా కోవిడ్ లేదా స్వైన్ ఫ్లూ పాజిటివ్ కేసులు వెలుగుచూస్తున్నాయి. ఒకేసారి పలు వైరస్లు వ్యాప్తిలో ఉండటంతో, లక్షణాలు ఒకేలా ఉండటంతో నిర్ధారణ కోసం పీసీఆర్ పరీక్షలు అవసరమవుతున్నాయని సీనియర్ వైద్యులు పేర్కొంటున్నారు.రుతుపవనాల రాక ఆలస్యం కావడం, వాతావరణంలో తేమ ఎక్కువగా ఉండటమే ఈ వైరస్ల వ్యాప్తికి ప్రధాన కారణంగా అధికారులు భావిస్తున్నారు. గాలిలో వైరస్లు ఎక్కువసేపు నిలిచిపోవడానికి ఈ పరిస్థితులు దోహదపడుతున్నాయని బీఎంసీ ఎగ్జిక్యూటివ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ దక్షా షా తెలిపారు. వర్షాలు విస్తారంగా కురిస్తే వాతావరణం శుభ్రపడి, వైరస్ల వ్యాప్తి తగ్గుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

ప్రస్తుతం నమోదవుతున్న కేసుల్లో ఎక్కువ శాతం స్వల్ప లక్షణాలతోనే ఉన్నప్పటికీ, వృద్ధులు, గర్భిణులు, మధుమేహం, దీర్ఘకాలిక ఊపిరితిత్తుల వ్యాధులు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలని వైద్యులు హెచ్చరిస్తున్నారు. సొంతంగా యాంటీబయాటిక్స్ వాడొద్దని, లక్షణాలు తీవ్రంగా ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచిస్తున్నారు. రద్దీ ప్రాంతాల్లో మాస్కులు ధరించడం, చేతులు శుభ్రంగా ఉంచుకోవడం వంటి జాగ్రత్తలు పాటించాలని అధికారులు కోరుతున్నారు.

# ప్రశాంతంగా నీట్ పరీక్ష - 1624 మంది హాజరు

**క్రైమ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు జూన్ 21**

మెడికల్ కళాశాలల్లో ప్రవేశాల కోసం ఆదివారం నిర్వహించిన ‘ నీట్ ‘ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. ఒంగోలు నగరంలోని 6 సెంటర్లలో ఈ పరీక్ష నిర్వహించారు. దీనికోసం మొత్తం 1821 మంది అభ్యర్థులు నమోదు చేసుకోగా, 1624 మంది హాజరైనట్లు నిర్వాహకులు తెలిపారు. 197 మంది గైర్హాజరయ్యారు. అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పరీక్ష కేంద్రాల్లో అధికారులు అన్ని సౌకర్యాలను కల్పించారు. భద్రతాపరంగా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా స్వయంగా జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు అన్ని సెంటర్లలో ఏర్పాట్లను పరిశీలించారు.



# పెన్ పవర్
## మార్కాపురం - ప్రకాశం

# జలధార జలహారతి పనులతో కుంటలకు పూర్వ వైభవం

### వర్షపు నీటిని ఒడిసి పట్టిన జలధార పనులు




**సి ఎస్ పురం, పెన్ పవర్ జూన్ 21**

మండలంలోని పలు గ్రామాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జలధార–జలహారతి పనులు గ్రామీణ ప్రాంతాల్లో సత్ఫలితాలను ఇస్తున్నాయి. వంద రోజుల ప్రణాళికలో భాగంగా కుంటలు, చెరువుల్లో చేపట్టిన పూడికతీత పనుల కారణంగా ఇటీవల కురిసిన వర్షాలకు నీటి నిల్వ సామర్థ్యం పెరిగి కుంటలు కళకళలాడుతున్నాయి. ముఖ్యంగా అంబవరం, నల్లమడుగుల, ఆనికాళ్లపల్లి, కంభంపాడు పంచాయతీల పరిధిలలో చేపట్టిన పనుల వల్ల కుంటలు నిండడంతో ప్రజలు, రైతులు, ఉపాధి కూలీలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ గతంలో కుంటల్లో అధికంగా పూడిక పేరుకుపోవడం గుంతలు లేకపోవడం వల్ల వర్షపు నీరు నిల్వ ఉండకపోవడం వల్ల కొద్ది రోజులకే బయటకు వెళ్లిపోయేదని తెలిపారు. దీంతో భూగర్భ జలాలు క్షీణించి బోర్లు, బావులలో నీటి మట్టాలు తగ్గిపోయేవని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉపాధి హామీ పథకం ద్వారా కుంటల్లో విస్తృత స్థాయిలో పూడికతీత పనులు చేపట్టడంతో నీటి నిల్వ సామర్థ్యం పెరిగిందని, కురిసిన వర్షాలకు కుంటలు నిండిపోవడంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ కుంటల్లో నిల్వ ఉండి భూమిలోకి నీరు ఇంకిపోవడం వల్ల భూగర్భజలాలను పెంచడంతో పాటు వ్యవసాయానికి కూడా ఎంతో ఉపయోగపడుతుందని , భవిష్యత్తులో తాగునీటి సమస్యలు తగ్గే అవకాశముందని, పశువులకు కూడా నీటి కొరత లేకుండా ఉంటుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నీటి వనరుల అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న చర్యలు ప్రశంసనీయమని కొనియాడారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులతో ఎంపీడీవో వి ప్రతాపరెడ్డి మరియు ఏపీవో సుబ్బారావు మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం సహజ వనరుల పరిరక్షణకు ప్రాధాన్యత కల్పించిందని అన్నారు జలధర జల హారతి పనులకు ప్రభుత్వం నిధులు కేటాయించి కుంటలు చెరువులను పునరుద్ధరించడం వల్ల గ్రామాల్లో నీటి నిల్వలు పెరిగి భవిష్యత్తు తరాలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు కుంటల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలను రూపొందించి వర్షపు నీటిని ఒడిసి పట్టే లక్ష్యంతో జలధార జల హారతి పనులు చేపడుతున్నామని తెలిపారు వర్షపు నీరు భూమిలోకి ఇవ్వడం ద్వారా భూగర్భ జలాలు పెరగడంతో బోర్లలో నీళ్లు పెరగడంతో రైతులకు ఉపయోగపడుతుందన్నారు ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించడంతోపాటు ప్రభుత్వం నిర్దేశించిన 100 రోజుల ప్రణాళికను విజయవంతంగా అమలు చేస్తూ గ్రామాల్లో నీటి వనరుల అభివృద్ధి పనులకు సహకరించిన అధికారులకు గ్రామస్తులకు ఉపాధి కూలీలకు కృతజ్ఞతలు తెలిపారు.

# అనుదిన సంపూర్ణ ఆరోగ్య సాధకం యోగా - మంత్రి డాక్టర్ డోలా









**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు జూన్ 21**

సంపూర్ణ ఆరోగ్యానికి అనుదినం యోగా సాధన ఉత్తమ మార్గమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి చెప్పారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం ఒంగోలులోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ నూకసాని బాలాజీ, జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు, జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారిలతో కలిసి ఆయన పాల్గొన్నారు. రాష్ట్రస్థాయిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజయవాడలో పాల్గొన్న కార్యక్రమానికి సమాంతరంగా ఉదయం ఆరు గంటల నుంచి 6:45 గంటల వరకు జరిగిన యోగా సాధన కార్యక్రమంలో వీరు ఉత్సాహంగా ఆసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో 2000 మంది వరకు మహిళలు, విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హ్యాపీ, హెల్తీ సమాజం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా యోగాంధ్ర కార్యక్రమానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. ప్రజలందరూ యోగా సాధనను తమ జీవితంలో భాగం చేసుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. కలెక్టర్ మాట్లాడుతూ యోగా సాధనపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించేలా చర్యలు తీసుకున్నామన్నారు. జిల్లావ్యాప్తంగా మూడు లక్షల అరవై మూడు వేల మందికిపైగా ప్రజలు దీనికోసం రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు ఆయన తెలిపారు. అంతకుమించి యోగాసనాల కార్యక్రమంలో ప్రజలు పాల్గొన్నట్లు కలెక్టర్ చెప్పారు. గత 15 రోజులుగా జిల్లావ్యాప్తంగా 4428 వేదికలలో యోగాభ్యసన కార్యక్రమాలను నిర్వహించామన్నారు. వయసుతో సంబంధం లేకుండా ప్రజలు ఇందులో పాల్గొన్నట్లు తెలిపారు. ఈ యోగాసనాలను కొనసాగించడం ద్వారా పరిపూర్ణ ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చున్నారు. ఎస్పీ మాట్లాడుతూ యోగాను జీవన విధానంగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. దీని ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం పొంది సానుకూల దృక్పథంతో జీవించవచ్చు అన్నారు. నూకసాని బాలాజీ మాట్లాడుతూ ఆరోగ్యకర జీవన శైలికి యోగా సాధన ఎంతో ముఖ్యమన్నారు. చిన్ననాటి నుంచే ప్రతి ఒక్కరూ యోగా సాధన అలవాటు చేసుకోవాలని సూచించారు. గత రెండు వారాలుగా యోగాసనాలలో శిక్షణ ఇచ్చిన గురువులను ఈ కార్యక్రమంలో సత్కరించారు.

పోస్టర్ ఆవిష్కరణ

ఈనెల 26వ తేదీన అంతర్జాతీయ డ్రగ్స్ వ్యతిరేక దినాన్ని పురస్కరించుకుని ‘ నషా ముక్త్ భారత్ ‘ ఇతివృత్తంతో రూపొందించిన పోస్టర్లను ఈ కార్యక్రమంలో ఆవిష్కరించారు. మాదకద్రవ్యాలను స్వీకరించబోమని ప్రజలతో ఎస్పీ ప్రతిజ్ఞ చేయించారు. ఈ యోగాసనాల కార్యక్రమంలో డిఆర్ఓ మాధురి, జిల్లా పర్యాటక అధికారి తేళ్ల రవికుమార్, యోగాంధ్ర నోడల్ ఆఫీసర్ భీమ్ నాథ్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఆమడ దూరంలో పుల్లల చెరువు

### మారుతున్న ప్రభుత్వాలు... మారని సమస్యలు

### సైడ్ కాలువలు లేక రోడ్లపైనే మురుగునీటి ప్రవాహం -ప్రజల్లో పెరుగుతున్న అసంతృప్తి



**పుల్లల చెరువు పెన్ పవర్ జూన్ 21**

ప్రభుత్వాలు మారుతున్నాయి... పాలకులు మారుతున్నారు... ఎన్నికల సమయంలో హామీల వర్షం కురిపించే నాయకులు కూడా మారుతున్నారు. కానీ పుల్లల చెరువు మండల ప్రజల దశ మాత్రం మారడం లేదు. దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని ఈ మండలం నేటికీ మౌలిక సదుపాయాల కోసం ఎదురుచూస్తూనే ఉంది. ఎన్నికల సమయంలో “మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తాం”, “సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతాం” అంటూ హామీలు ఇచ్చిన రాజకీయ నాయకులు గెలిచిన తర్వాత ప్రజలను పూర్తిగా మరచిపోతున్నారని స్థానికులు మండిపడుతున్నారు. మండల కేంద్రంలోనే పరిస్థితి దారుణంగా ఉందంటే గ్రామాల పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన రహదారులకు ఇరువైపులా సైడ్ కాలువలు లేకపోవడంతో మురుగునీరు నేరుగా రోడ్లపైకి చేరుతోంది. వర్షాలు కురిసినప్పుడల్లా మురుగు, వర్షపు నీరు కలిసి రహదారులపై చెరువులను తలపించేలా నిల్వ ఉంటున్నాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడటమే కాకుండా అంటువ్యాధుల భయం వెంటాడుతోంది. ముఖ్యంగా మండల కేంద్రంలోని వైఎస్సార్ సెంటర్ నుంచి అలుగు వరకు, అలాగే వినుకొండ రోడ్డులో నడిరోడ్డుపైనే మురుగునీరు ప్రవహిస్తున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోజూ వంద లాది మంది రాకపోకలు సాగించే ప్రాంతాల్లోనే ఈ దుస్థితి నెలకొన్నప్పటికీ సమస్య పరిష్కారానికి ఎలాంటి చర్యలు కనిపించడం లేదని విమర్శిస్తున్నారు. అధికారు లు “ఇది మా గ్రామం కాదన్నట్లు”, రాజకీయ నాయకులు “ఆ పని చేస్తే మాకేంటి లాభం” అన్నట్లుగా వ్యవ హరిస్తున్నారని ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ఉన్నవారే నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరమని అంటున్నారు. మండలంలోని ఒక్క కేంద్ర గ్రామమే కాకుండా దాదాపు అన్ని గ్రామాల్లో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని గ్రామస్తులు చెబుతున్నారు. ఎక్కడ చూసినా మురుగునీటి సమస్యలు, దెబ్బతిన్న రహదారులు, అసంపూర్తిగా మిగిలిన అభివృద్ధి పనులే కనిపిస్తున్నాయని పేర్కొంటున్నారు. పంచాయతీలు, మండల అభివృద్ధి కోసం ప్రభుత్వం కోట్ల రూపాయల నిధులు మంజూరు చేస్తున్నప్పటికీ ఆ నిధులు ఎక్కడ ఖర్చవుతున్నాయో ప్రజలకు అర్థం కావడం లేదని ప్రశ్నిస్తున్నారు. అభివృద్ధి పనులు పూర్తికాకుండానే బిల్లులు మంజూరు కావడం, నిధుల వినియోగంపై పారదర్శకత లేకపోవడం వంటి ఆరోపణలు తరచూ వినిపిస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీ అనే తేడా లేకుండా ప్రజా సమస్యలపై చిత్తశుద్ధితో పనిచేసే నాయకత్వం కనిపించడం లేదని విమర్శిస్తున్నారు. ”ఎన్నికల సమయంలో మాత్రమే ప్రజలు గుర్తుకొస్తున్నారు. ఓట్లు పూర్తయ్యాక హామీలు కూడా మాయమవుతున్నాయి. రాజకీయాలకు అతీతంగా మండల అభివృద్ధిపై దృష్టి సారించకపోతే పుల్లల చెరువు మరింత వెనుకబడిపోతుంది” అని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి డ్రైనేజీ సమస్యల పరిష్కారంతో పాటు మండల అభివృద్ధికి స్పష్టమైన కార్యాచరణ రూపొందించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే ప్రజాగ్రహం మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని హెచ్చరిస్తున్నారు.





# అవినీతి రహిత పాలన అంటే ఎం పి లాడ్స్ నిధుల దుర్వినియోగానికి సూపనమా?

### క్షేత్ర స్థాయి శ్రేణుల మాయాజాలం మంత్రి దృష్టికి పోదా?

### చింతల పాలెం లో ఎప్పుడో ఎం పి లాడ్స్ బిల్లు చెల్లించిన పనికి నేడు చేసినట్లు బిల్లు లా?

### అవినీతికి అడ్డు కట్ట వేసేది ఎవరు ?







**జరుగుమల్లి, జూన్ 21, పెన్ పవర్**

గ్రామభ్యుదయం, అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఇచ్చే ఎం పి లాడ్స్ నిధుల కేటాయింపు, చెల్లింపుల లో దుర్వినియోగం చోటు చేసుకుంటున్నా జిల్లా కలెక్టర్ కార్యాలయం, జిల్లా ప్రణాళిక శాఖ అధికారులు గాని కనీస పర్యవేక్షణ కూడా లేకుండా ఉన్నారు. ప్రకాశం జిల్లా కొండపి నియోజకవర్గం జరుగుమల్లి మండలం లో ఇలాంటి సంఘటనలు అనేకం వెలుగులోకి వస్తాయి. జరుగుమల్లి మండలం చింతల పాలెం గ్రామ పంచాయతీ పరిధిలో గతం లో అప్పటి వై ఎస్ ఆర్ సి పి ప్రభుత్వం గ్రామ సచివాలయాలు, పార్క్ లు ఆప్రాంతంలో మౌలిక సదుపాయాల కల్పన కోసం ఒంగోలు ఎం పి మాగుంట శ్రీనివాసులు రెడ్డి ద్వారా 10 లక్షల ఖర్చు తో ఎం పి లాడ్స్ నిధుల నుండి పనులు చేసి దానికి గాను నిధులను జిల్లా కలెక్టర్ ద్వారా విడుదల చేశారు. అయితే తాజాగా ఇప్పటి ప్రభుత్వం లో అప్పటి నుండి ఎం పి ఆయన కోటలో అదే పనికి అప్పుడు విడుదల చేసిన 10 లక్షల ను తిరిగి బిల్లు చేసుకుని సొమ్ము చేసుకునే కుట్ర బయట పడింది. రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి డా డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి రెండు రోజుల క్రితం చింతల పాలెం లో చేపట్టిన అధికారిక కార్యక్రమం లో పాల్గొని సిమెంట్ రోడ్డు, సైడు కాలువల నిర్మాణాన్ని 30 లక్షలు ఉపాధి హామీ పథకం తో పాటు గా 10 లక్షలు ఎం పి లాడ్స్ నిధుల నుండి అంచనాతో పనులుంచెపట్టేందుకు శ్రీకారం చుట్టి శిలా ఫలకాన్ని ప్రారంభించారు. మంత్రి ప్రారంభించిన శిలాఫలకం 10 లక్షల ఎం పి లాడ్స్ నిధుల భాగోతం పై చర్చ నియాంశం అయింది. గతం లో ఈ పనులకు సంబంధించి చేపట్టిన పనులకు ఎం పి లాడ్స్ నిధుల బిల్లు లు కూడా చెల్లింపు జరిగింది అయితే తాజా గా ఈ ప్రభుత్వ హయాం లో స్థానిక ప్రభుత్వం అధికారుల మాయాజాలం తో మంత్రి డా డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ఆవిష్కరించిన శిలా ఫలకం లో ఆ 10 లక్షల తో కలిసి మరో 30 లక్షల తో పనులు చేపట్టేందుకు శ్రీకారం చుట్టడం తో స్థానిక అధికారులు, పార్టీ శ్రేణులు, దళారుల అవినీతి బండారం వెలుగు చూసి విమర్శలకు రచ్చబండ చర్చలకు దారి తీసింది. రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి డా డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ఇప్పటి కైన ప్రత్యేక దృష్టి పెట్టి తనకి తన కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు రాకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుచున్నారు.

# నీట్ పరీక్షా కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ

## – బందోబస్తు విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి సూచనలు

**క్రైమ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు జూన్ 21**

శనివారం ప్రారంభమైన నీట్ ప్రవేశ పరీక్షల నేపథ్యంలో ఒంగోలులో ఉన్న పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ వి. హర్ష వర్ధన్ రాజు తెలిపారు. ఒంగోలులోని నవోదయ, కేంద్రీయ విద్యాలయం, దామచర్ల ఆంజనేయులు ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీ, దామచర్ల సక్కుబాయమ్మ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, డి.ఆర్.ఆర్.ఎం. పాఠశాల, పివిఆర్ బాలుర పాఠశాలల 6 సెంటర్లను జిల్లా ఎస్పీ పరిశీలించారు. పోలీస్ సిబ్బంది నుండి డీఎస్పీల వరకు విధుల్లో ఉన్నారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక మొబైల్ పెట్రోలింగ్ పార్టీలను నియమించి, ఎక్కడా అనవసర రద్దీ లేదా గుంపులు ఏర్పడకుండా చర్యలు తీసుకుని, అభ్యర్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా చర్యలు తీసుకున్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి సంఘటనలు చోటుచేసుకోకుండా సీసీ కెమెరాలు, డ్రోన్ సర్వైలెన్స్, మొబైల్ పెట్రోలింగ్ బృందాల ద్వారా నిరంతర నిఘా మరియు పర్యవేక్షణ నిర్వహించారు. మొత్తం ఆరు పరీక్షా కేంద్రాలను రెండు జోన్లుగా విభజించి, భద్రతా పర్యవేక్షణ కోసం ప్రతి జోన్‌కు అదనంగా ఒక ఇన్‌స్పెక్టర్‌ను కేటాయించామని, పరీక్షా కేంద్రాల రూట్లను డ్రోన్ సర్వైలెన్స్ ద్వారా పర్యవేక్షిస్తున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు.



రైల్వే స్టేషన్‌లు, బస్‌స్టాండ్‌ల వద్ద ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌లను ఏర్పాటు చేయడంతో పాటు, విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునేందుకు ప్రత్యేక వాహనాల సౌకర్యాన్ని కల్పించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లు వంటి నిషేధిత వస్తువులు పరీక్షా కేంద్రాల్లోకి తీసుకురాకుండా అధికారులు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. విధుల్లో ఉన్న పోలీసు అధికారులు, సిబ్బంది



అప్రమత్తంగా వ్యవహరించి పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేస్తూ, పరీక్షా ప్రశాంతంగా, సజావుగా పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని విధాల చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లా ఎస్పీ వెంట ఒంగోలు డి.ఎస్.పి. రాయపాటి. శ్రీనివాసరావు, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, ట్రాఫిక్ సీఐ హాజరత్తయ్య, సీఐలు ఉన్నారు.

# యోగాతో ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యం – ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్





**కలెక్టరేట్ పెన్ పవర్, ఒంగోలు జూన్ 21**

ప్రస్తుత వేగవంతమైన జీవనశైలిలో ఒత్తిడిని అధిగమించడానికి, ఆరోగ్యవంతమైన జీవితం గడపడానికి యోగా ఎంతో ఉపయోగపడుతుందని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆదివారం నగరంలోని నిర్మల్ నగర్ పార్క్ అభివృద్ధి కమిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా కార్యక్రమంలో ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దామచర్ల జనార్ధన్ రావు యోగాసనాలు వేసి, పాల్గొన్న వారికి యోగా ప్రాముఖ్యతను వివరించారు. యోగా అనేది భారతదేశం ప్రపంచానికి అందించిన అమూల్యమైన సంపద అని, నిత్య జీవితంలో యోగాను భాగంగా చేసుకోవడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగు పడుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ కొంత సమయం యోగాభ్యాసానికి కేటాయించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని పిలుపు నిచ్చారు. యోగాభ్యాసం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని, యోగా ప్రతి ఒక్కరి దైనందిన జీవితంలో భాగం కావాలని జనార్ధన్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పీడీసీసీ బ్యాంక్ చైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య , నిర్మల్ నగర్ అభివృద్ధి కమిటీ సభ్యులు, విద్యార్థులు, యువత, మహిళలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# యోగా ఆరోగ్యకరం

## గిద్దలూరు నియోజకవర్గ బిఎల్ఏ

## డాక్టర్ ఆకుల నగేష్



**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 21**

భారతీయ జనతా పార్టీ గిద్దలూరు నియోజకవర్గం బి ఎల్ ఏ 1 డాక్టర్ ఆకుల నాగేష్ ఆధ్వర్యంలో యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఇందులో రాచర్ల మండల అధ్యక్షుడు దూదేకుల మహేష్ గిద్దలూరు రూరల్ అధ్యక్షుడు వెంకటేశ్వర రెడ్డి మారుతి ప్రసాద్ పాల్గొన్నారు డాక్టర్ ఆకుల నాగేష్ మాట్లాడుతూ యోగా ప్రతి ఒక్కరూ తమ జీవితం లో ముఖ్య భాగంగా బావించి పాటిస్తే ఆరోగ్య సమస్యలు లేకుండా సంపూర్ణ ఆయుషు కలుగుతుంది అని, భారత దేశ సనాతన ధర్మం ప్రపంచ దేశాల కు ఆదర్శంగా విశ్వ గురువుగా అవతరించడం ప్రపంచదేశాలు యోగ దినోత్సవము జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు .

# ముస్లిం మైనార్టీ అభివృద్ధి సంక్షేమ సంఘం నూతన కమిటీ



**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 21**

గిద్దలూరు పట్టణంలోని బిలాల్ మసీదు ఆవరణలో ముస్లిం మైనారిటీ అభివృద్ధి సంక్షేమ సంఘం నియోజకవర్గ కమిటీ సభ్యులు , అన్ని మసీదుల అధ్యక్షులు పాల్గొని నూతన కమిటీని ఎన్నుకున్నారు . కమిటీ అధ్యక్షులుగా గుడిసె మహబూబ్ బాషా ను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు ఉపాధ్యక్షులుగా పఠాన్ జఫ్రుల్లా ఖాన్ మరియొక ఉపాధ్యక్షులుగా ఎన్నారై రఫీ ని ప్రధాన కార్యదర్శిగా గోల్కొండ చాంద్ బాషా ని కార్య దర్శి గా షేక్ మహబూబ్ సాహెబ్ ను మరియొక కార్యదర్శిగా సయ్యద్ ఖాసిం సహాయ కార్యదర్శిగా పఠాన్ సయ్యద్ పీర ఖాన్ ను కోశాధికారిగా పఠాన్ మహబూబ్ ఖాన్ ను సభ్యులుగా చిన్నవలి , పి ఖాసింఖాన్, షేక్ మహమ్మద్ రఫీ, షేక్ దస్తగిరి, షేక్ సయ్యద్ ,సద్దాం హుస్సేన్, డి దస్తగిరి, షేక్ అలీ, షేక్ ఖాసిం వలి, షేక్ ఇస్మాయిల్, షేక్ అల్లాబగష్, షేక్ ఖాదర్బాషా, సిద్దిక్ ,షేక్ ఇబ్రహీం ,షేక్ ఖాజామొద్దీన్, షేక్ గఫూర్, నీ గౌరవాధ్యక్షులుగా పఠాన్ హుసేన్ ఖాన్ ను, సలహాదారుగా షేక్ అబ్దుల్ ఖాదర్, షేక్ మస్తాన్వలి, ఎన్నుకకున్నారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కమిటీ అధ్యక్షులు గుడిసె మహబూబ్ బాషా మాట్లాడుతూ రాష్ట్రంలో ఆదాయం లేని మసీదులలో పనిచేసే ఇమామ్లు , మౌజనుల గౌరవ వేతనాలు గత 8 సంవత్సరముల నుండి దరఖాస్తులు చేసుకున్న వారికి వేతనాలు మంజూరు కాలేదని , ముఖ్యమంత్రి వర్యులు వెంటనే స్పందించి ఆదాయం లేని మసీదులకు దరఖాస్తు చేసుకున్న వారికి వేతనాలు వెంటనే మంజూరు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో అన్ని మసీదుల అధ్యక్షులు పాల్గొన్నారు.

# యోగాతో ఆరోగ్యం- ఆరోగ్యం తో అభివృద్ధి

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

## మున్సిపల్ కమీషనర్ ఈ వి.రమణబాబు





**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 21**

గిద్దలూరు పట్టణంలోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ పాతాళనాగేశ్వరస్వామి సన్నిధిలో ఆదివారం మున్సిపల్ కమిషనర్ ఈ వి రమణ బాబు ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిచారు. యోగ గురువుల చూపిన యోగాసనాలు వేశారు. ఈ సందర్బంగా కమీషనర్ ఈ వి రమణ బాబు మాట్లాడుతూ యోగాతో ఆరోగ్యం- ఆరోగ్యంతో అభివృద్ధి యని పేర్కొన్నారు యోగా అనేది భారత దేశం ప్రపంచానికి అందిచ్చిన అమూల్యమైన ఆధ్యాత్మిక , సాంస్కృతిక వారసత్వం అన్నారు. శరీరం మనస్సు ఆత్మ మధ్య సమతుల్యతను కల్పించే మహోన్నతజీవన విధానమే యోగా అన్నారు. మన ప్రధానమంత్రి నరేంద్రమోదీ దూరద్రుష్టి వలన 2014లో ఐక్యరాజ్య సమితిలో చేసిన ప్రతిపాదన తో వివిద దేశాలు ఈ యోగాకు మద్దతు ఇవ్వడం తో ప్రతి సంవత్సరం జూన్ 21 న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. నేడు 190 దేశాల్లో కోట్లాదిమంది యోగాను ఆచరిస్తున్నారని దీంతో భారత దేశ ఔ సత్యాన్ని ప్రపంచానికి చాటుతున్నారన్నారు.యోగ కేవలం. వ్యాయామం మాత్రమేకాదని ఆరోగ్యవంతమైన శక్తివంతమైన సమాజానికి మార్గమన్నారు. ప్రభుత్వం ఎల్లప్పుడూ ఫిట్ ఇండియా ,ఆయుష్ యోగ వంటి కార్యక్రమాల ద్వారా ప్రజల్లో ఆరోగ్యకరమైన జీవనశైలి ని ప్రోత్సహిస్తుందన్నారు. మన శారీరక ఆరోగ్యానికి కాకుండా మానసిక ప్రశాంతత ,క్రమశిక్షణ ఏకాగ్రత ను పెంపొందిస్తుందని , ప్రతి ఒక్కరు నిత్యం కనీసం 30 నిమిషాలు యోగాబ్యాసం చేయాలన్నారు, మన కుటుంభంలోని వారిని కుడా యోగా వైపు ప్రోత్సహించాలని కోరారు.యోగా భారతదేశపు ప్రాచీన జ్ఞానం ,నేడు ప్రపంచ మానవాళికి మార్గదర్శకం అన్నారు. ఈకార్యక్రమంలోతహశీల్దార్ ఆంజనేయరెడ్డి, ఎంపిడిఓ సీతారామరావు, ఆలయ ఈఓ చిక్కుడు శ్రీనివాసులు, పలువురు అధికారులు పట్టణ ప్రజలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యతో పాటు క్రమశిక్షణ, పట్టుదల ముఖ్యం

## అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ఘనంగా సన్మానం -ఎమ్మెల్యే ముత్తుముల






**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 21**

గిద్దలూరు పట్టణంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన యాదవ సామాజిక వర్గానికి చెందిన విద్యార్థి, విద్యార్థినులకు ఏర్పాటు చేసిన ప్రతిభా పురస్కారాల్లో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులను ఎమ్మెల్యే శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత ఫలితాలు సాధించడం ఎంతో ఆనందదాయకమని, విద్యార్థుల జీవితాల్లో క్రమశిక్షణ, పట్టుదల ఎంతో ముఖ్యమని, సమాజ అభివృద్ధికి విద్యే ప్రధాన ఆధారమని, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని మరింత కృషి చేసి భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. మన పశ్చిమ ప్రాంతం వెనుకబడిన ప్రాంతం అయినప్పటికీ ఎంతో మంది విద్యార్థులు ఎన్నో ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొని రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించి నిలవడం గర్వకారణమని, ఆ ఘనత, కీర్తి మన గిద్దలూరు నియోజకవర్గానికి ఉంది" అని ఎమ్మెల్యే గుర్తుచేశారు. విద్యార్థులు ఇదే పట్టుదలతో ముమ్మందు మరిన్ని విజయాలు సాధించాలని ఆయనకోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు చల్లా బాలనరసింహులు, గిద్దలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, టీడీపీ నాయకులు బిల్లా రమేష్, బూనబోయిన చంద్ర శేఖర్, నంద్యాల శ్రీనివాసులు, చల్లా రమేష్, మొర్రి పిచ్చయ్య, జింకా వెంకటేశ్వర్లు, బాల గురవయ్య, బోధనబోయిన గోపాల్, జంగాల బాలయ్య, యాలగాని వెంకటేశ్వర్లు, బొర్రా రాఘవేంద్ర యాదవ్, ,యాదవ సంఘం నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులు డాక్టర్ మొర్రి పిచ్చయ్య కు సన్మానం -శాసనసభ్యులు ముత్తుముల

**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 21**

గిద్దలూరు పట్టణానికి చెందిన హిందీ ఉపాధ్యాయులు డాక్టర్ మొర్రి.పిచ్చయ్యకు ఇటీవల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ నేషనల్ బెస్ట్ టీచర్ అవార్డు వచ్చిన సందర్భంగా గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆదివారం వేణుగోపాలస్వామి దేవస్థానం నందు నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో అభినందిస్తూ సన్మానం చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ... గతంలో స్టేట్ బెస్ట్ టీచర్ అవార్డు ,జాతీయ అవార్డులతో గిద్దలూరు నియోజకవర్గానికి మంచి పేరు తీసుకొచ్చిన హిందీ ఉపాధ్యాయులు పిచ్చయ్య సేవలను ప్రశంసించారు. తన వార్షిక వేతనంలో 20 శాతం డబ్బులను పాఠశాల విద్యార్థుల విద్యాభివృద్ధికి ఖర్చు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘ నాయకులు పాల్గొని డాక్టర్ మొర్రి.




పిచ్చయ్యకు అభినందనలు తెలియజేశారు.

# పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ



**కల్చరల్ రిపోర్టర్, పెన్ పవర్ ఒంగోలు జూన్ 21**

పేద విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం మక్కెన మరియా రోజీ ఫౌండేషన్ ద్వారా పేద విద్యార్థుల సేవలకు అంకితం అవుతున్నట్టు మక్కెన మరియా రోజీ ఫౌండేషన్ చైర్మన్ మక్కెన థామస్ పేర్కొన్నారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒంగోలు చంద్రయ్య నగర్ లో పేద విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో 30మందికి పైగా విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొండలు, న్యాయవాది డాక్టర్ నూకతోటి రవికుమార్, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నారాయణస్వామి ఆలయంలో విశేష పూజలు





**సి ఎస్ పురం, పెన్ పవర్ జూన్ 21**

జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ప్రముఖపుణ్యక్షేత్రమైన మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానంలో ఆదివారం స్వామివారికి ప్రీతికరమైన రోజు కావడంతో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో ఆలయాన్ని సందర్శించి పూజా కార్యక్రమాలలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి గిరిరాజు నరసింహబాబు, వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ పర్యవేక్షణలో అర్చకులు మంకాల శివప్రసాద్ శర్మ శాస్త్రోక్తంగా అభిషేక పూజలు నిర్వహించారు అనంతరం స్వామివారి మూలవిరాట్, శ్రీదేవి, భూదేవి సమేత విష్ణుమూర్తి ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలు, పుష్పాలతో అలంకరించారు భక్తి సంప్రదాయాలకు ప్రతీకగా నిర్వహించిన గోపూజ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆలయ ఆవరణలోని గోశాలలో గోవును అలంకరించి మేళతాళాల నడుమ వేదమంత్రోచ్చారణలతో శాస్త్రోక్తంగా గోపూజ నిర్వహించారు. గోమాతను లక్ష్మీ స్వరూపిణిగా భావిస్తూ భక్తులు భక్తిశ్రద్ధలతో పూజల్లో పాల్గొన్నారు. తదుపరి స్వామివారికి సమర్పించనున్న మహా నైవేద్యాన్ని ఆలయం చుట్టూ ప్రదక్షిణలుగా తీసుకెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు. అనంతరం అర్చకులు గోత్రనామాలతో మంత్రోచ్ఛారణలతో భక్తులకు ప్రత్యేక ఆశీర్వచనాలు అందించి స్వామివారి తీర్థప్రసాదాలు పంపిణీ చేసిన అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమాలలో మాజీ దేవస్థాన కమిటీ చైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి కుటుంబ సభ్యులు , నీటి సంఘం అధ్యక్షులు దొనపాటి మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులు, పాలిశెట్టి సత్యం కుటుంబ సభ్యులు, జర్నలిస్ట్ సంగిశెట్టి పీరయ్య నాయుడు దంపతులు, ఆలయ సిబ్బంది, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

# కేజీబీవీలో ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు

## యోగాతో ఆరోగ్యవంతమైన జీవనం సాధ్యం -ఎంపీడీవో వి ప్రతాపరెడ్డి





**సి ఎస్ పురం, పెన్ పవర్ జూన్ 21**

యోగా అనేది భారతదేశం ప్రపంచానికి అందించిన అపూర్వమైన వరమని, యోగాతో ఆరోగ్యవంతమైన జీవనం సాధ్యమని, నేటి ఆధునిక జీవనశైలిలో ప్రతి ఒక్కరూ యోగాను దినచర్యలో భాగం చేసుకోవాలని ఎంపీడీవో వి. ప్రతాపరెడ్డి అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, దేవాలయాల్లో యోగా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో ప్రిన్సిపాల్ షేక్ రేష్మ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా దినోత్సవ కార్యక్రమానికి ఎంపీడీవో వి ప్రతాపరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా కేవలం వ్యాయామం మాత్రమే కాదని, శరీరం, మనస్సు, ఆత్మను సమన్వయం చేసే జీవన విధానమని పేర్కొన్నారు. ప్రతిరోజూ కొంత సమయం యోగాసనాలు, ప్రాణాయామం చేయడం ద్వారా అనేక రకాల వ్యాధులను దూరం చేసుకోవచ్చని తెలిపారు. ప్రస్తుతం చిన్న వయస్సు నుంచే ఒత్తిడి, ఆందోళన, జీవనశైలి సంబంధిత ఆరోగ్య సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో యోగా ఎంతో అవసరమని , విద్యార్థినీలు యోగాను అలవాటు చేసుకుంటే ఏకాగ్రత పెరిగి విద్యలో మంచి ఫలితాలు సాధించగలరని అన్నారు అనంతరం ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ పుండరీకాక్షరావు వివిధ యోగాసనాలు, ప్రాణాయామ విధానాలను ప్రదర్శిస్తూ వాటి వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ షేక్ రేష్మ మరియు పలువురు అధికారులు మాట్లాడుతూ యోగా సాధన ద్వారా శరీర అవయవాలు సమర్థవంతంగా పనిచేయడంతో పాటు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని గుండె మధుమేహం రక్తపోటు వంటి వ్యాధులను నియంత్రించడంలో యోగ ఎంతో ఉపయోగపడుతుందని, యోగ ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని ప్రతి ఇంటిలో యోగ సంస్కృతి పెంపొందించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి జె ప్రసాదరావు, కదిరి వెంకట నరసయ్య లక్ష్మమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ అధ్యాపకులు వెంకటరామయ్య వివిధ శాఖల అధికారులు, కేజీబీవీ విద్యార్థినీలు, ఉపాధ్యాయినీలు తదితరులు పాల్గొన్నారు.

## టెన్నిస్ క్రీడాకారుల యోగా



**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 21**

గిద్దలూరు పట్టణంలోని టెన్నిస్ క్రీడా ప్రాంగణం నందు 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సంవత్సరపు యోగా కార్యక్రమం యొక్క ముఖ్యమైన ఉద్దేశము ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కొరకు యోగాఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రకాశం జిల్లా లాన్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ జీకే మోహన్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి టెన్నిస్ క్రీడాకారుడు ప్రతిరోజు దాదాపు 20 నిమిషాల సేపు యోగాసనాలు కచ్చితంగా చేయాలని చెప్పారు ఆసనాలలో ముఖ్యంగా కపాలభాతి, ఉచ్వాస నిశ్వాస క్రియా ఆసనం, వజ్రాసనము, హలాసనము భుజంగాసనము, సర్వాసనము, ధనురాసనం మొదలైనవి చేయాలన్నారు. యోగాసనాల వలన మన శరీరము మన అదుపులోనే ఉంటుందని అదేవిధంగా మానసిక శాంతి,ప్రశాంతత, ఉల్లాసము, మనశ్శాంతి, ఏకాగ్రత వీటితోపాటు ఆరోగ్యకరమైన జీవితముతో జీవించవచ్చునన్నారు కార్యక్రమంలో టెన్నిస్ కార్యదర్శి ఖాదర్ బాషా, సీనియర్ క్రీడాకారులు రాఘవులు, కోటయ్య గౌడ్, చంద్రశేఖర్, కోచ్ మురళీమోహన్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి,మహేష్ కుమార్, నాగరాజు,ఓబులేసు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా గిద్దలూరు లాన్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రంగారెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యకరమైన, సంతోషదాయకమైన జీవితానికి యోగా కార్యక్రమము అతి ముఖ్యమైనదని అన్నారు. రిక్రియేషన్ క్లబ్ కోశాధికారి త్రిమూర్తి రెడ్డి, టెన్నిస్ కోశాధికారి రంగయ్య, శివప్రసాద్, టపావళి ,రామచంద్రారెడ్డి, డాక్టర్ శ్రీనివాసులు, అబ్దుల్లా,శ్రీనాథ్ రెడ్డి మొదలైన వారు తమ హృదయపూర్వక యోగా అభినందనలు తెలియజేశారు.

## ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు






**సి ఎస్ పురం, పెన్ పవర్ జూన్ 21**

రాష్ట్ర వైసీపీ కాపు ముఖ్య నాయకుల ఆత్మీయ సమావేశం తూర్పుగోదావరి జిల్లా రామచంద్రాపురం నియోజకవర్గంలోని వెంకటాయపాలెం లో ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా శాసనమండలి ప్రతిపక్ష నేత మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కాపు నాయకులపై కక్షగట్టి అక్రమ కేసులు బనాయిస్తున్నదని అందరం మూకుమ్మడిగా పోరాటం చేయవలసిన అవసరం ఉందన్నారు. కూటమి ప్రభుత్వం కాపు కార్పొరేషన్ ద్వారా సంవత్సరానికి 3000 కోట్లు ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని ఆరోపించారు. కాపు నేస్తం కింద వైఎస్ జగన్మోహన్ రెడ్డి 2000 కోట్ల వరకు ఇచ్చి కాపులను ఆదుకున్నారని అదేవిదంగా రాజకీయాల్లో కాపు నాయకుల్ని ప్రోత్సహించి రాజకీయంగా ఆర్థికంగా ఆదుకున్నందుకు వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారికి కాపు నేతలు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో మరెన్ని సమావేశాలు ఏర్పాటు చేసి కాపులకు జరిగే అన్యాయాలపై చర్చించి వారికి న్యాయం జరిగేలా ఏకతాటిపైగా కలిసిమెలిసి పోరాడి అండగా నిలబడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ ,మజీ మంత్రులు కూరసాల కన్నబాబు, గుడివాడ అమర్నాథ్, పేర్ని నాని, అంబటి రాంబాబు మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, దాడిశెట్టి రాజ ,వంగా గీత ,విజయనగరం జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాస్ ,నార్త్ అమెరికా రాష్ట్ర ప్రభుత్వ మాజీ ప్రతినిధి పండుగాయల రత్నాకర్, మహాలక్ష్మి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ఓ విషవృక్షం, ప్రజలు దాన్ని కూకటి వేళ్ళతో పెకిలించాలి

**- మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**

**- సీఎం.ఆర్.ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి**

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు జూన్ 21**

సీఎం చంద్రబాబు పేదలకు మేలు చేస్తుంటే.. వైసీపీ ఓర్వలేక రాష్ట్రంలో శవ, కుల రాజకీయాలు చేస్తోందని వైసీపీ ఓ విషవృక్షం, ప్రజలు దాన్ని కూకటి వేళ్ళతో పెకిలించాలని, లేకుంటే రాష్ట్రానికి ప్రమాదకరమని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.ఆదివారం టంగుటూరు మండలం తూర్పు నాయుడుపాలెం క్యాంపు కార్యాలయంలో 92 మంది లబ్ధిదారులకు రూ.95.82 లక్షలు విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలందరూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడి ఆకాంక్ష అని మంత్రి అన్నారు. రెండేళ్ల కూటమి పాలనలో కొండపి నియోజకవర్గంలో ఇప్పటి వరకు 1856 మందికి 15.25 కోట్ల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల్ని పంపిణీ చేశామని, ప్రజలందరూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడి ఆకాంక్ష అని అన్నారు. పేదల విద్య, వైద్యం ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. పి 4 తో రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు సీఎం చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.



## గిద్దలూరులో ప్రభుత్వ జూనియర్ కాలేజ్, డిగ్రీ కాలేజ్ ప్రొఫెషనల్ కాలేజీలను ఏర్పాటు చేయాలి




**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 21**

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ ఎఫ్ ఐ) ఆధ్వర్యంలో స్థానిక యుటిఎఫ్ కార్యాలయం లో రౌండ్ టేబుల్ సమావేశం ఆదివారం నిర్వహించారు ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కే అరుణ్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ నూతన జిల్లాగా ఏర్పడిన మార్కాపురం జిల్లా లోనే అతి పెద్దదైన గిద్దలూరు నియోజకవర్గంలో ప్రభుత్వ జూనియర్ , డిగ్రీ కళాశాలలు లేక పోవడం బాధకరమన్నారు. సమావేశంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మార్కాపురం జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి , జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు పి స్వరూప రెడ్డి పాల్గొని మాట్లాడుతూ గిద్దలూరులో ప్రభుత్వ జూనియర్ కాలేజీ, డిగ్రీ కాలేజీ లేకపోవడంతో ఈ ప్రాంతంలో ఉన్న పేదల పిల్లలు చదువులకు ఇబ్బందులు పడుతున్నారని గిద్దలూరులో ప్రభుత్వం జూనియర్ కాలేజీ డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయడం అవసరమన్నారు. గిద్దలూరు అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వ కాలేజీలను ఏర్పాటు చేయాలన్నారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం పిచ్చయ్య, మండల కార్యదర్శి బాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గిద్దలూరులో ఎయిడెడ్ కాలేజీ ఉండడంతో ఆ కాలేజీకి సరైన వసతులు చూపించకపోవడంతో ఇక్కడ చదువుకున్నటువంటి విద్యార్థిని విద్యార్థులు సుదూర ప్రాంతాలకు వెళ్లి చదువుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని దాని నుండి అధిగమించేందుకు గిద్దలూరులో ప్రభుత్వ జూనియర్ కాలేజ్ డిగ్రీ కాలేజీ ఇతర ప్రొఫెషనల్ కాలేజీలను ఏర్పాటు చేయటానికి అవకాశం ఉందని ఆ విధంగా ప్రభుత్వ పెద్దలు విద్యాశాఖ అధికారులు ఆలోచన చేసి ప్రభుత్వ జూనియర్ కాలేజీని ఏర్పాటు చేయాలన్నారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ నాయకులు ఎం సత్యనారాయణ రెడ్డి డివైఎఫ్ఐ నాయకులు జె అల్లూరి స్వామి మాట్లాడుతూ గిద్దలూరులో 10ం2 విధానాన్ని అమలు చేయడంతో చాలామంది పిల్లలు ప్రైవేట్ విద్యాసంస్థల వైపు వెళుతున్నారని ఒకే క్యాంపస్ లో రెండు నిర్వహించడంతో టీచింగ్ సమస్య మౌలిక సౌకర్యాలు లేకపోవడంతో విద్యార్థిని విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు టి ఆవులయ్య మాట్లాడుతూ గిద్దలూరు మున్సిపాలిటీలో ప్రభుత్వం జూనియర్ డిగ్రీ కాలేజీ లేకపోవడంతో అతి తక్కువ వేతనం తీసుకుండే కార్మికులు వివిధ రంగాలలో పనిచేస్తున్న అసంఘటిత కార్మికులు పిల్లలు ప్రైవేటు విద్యాసంస్థలకు కాలేజీల్లో చేర్పించి ఫీజులు కట్టలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని గిద్దలూరులో ప్రభుత్వ జూనియర్ కాలేజీ డిగ్రీ కాలేజీ ఉంటే ఆర్థిక ఇబ్బంది నుంచి కార్మిక వర్గం బయటపడుతుందని అన్నారు. ఈనెల 27వ తేదీన గిద్దలూరు కి రాష్ట్ర ముఖ్యమంత్రి వస్తున్న నేపథ్యంలో కూటమి నాయకులు గిద్దలూరులో ప్రభుత్వ జూనియర్ కాలేజీ డిగ్రీ కాలేజీ ఏర్పాటుకు ముఖ్యమంత్రి ని కోరాలన్నారు . కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కలియుగ దైవం వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే ముత్తుముల





**గిద్దలూరు పెన్ పవర్ జూన్21**

గిద్దలూరు పట్టణంలోని రాచెర్ల రోడ్డులో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ముత్తుముల అశోక్ రెడ్డి దర్శించుకున్నారు ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ పాలకమండలి సభ్యులు అశోక్ రెడ్డికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాల నొసంగి వేదాస్సీసులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నియోజకవర్గం ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించామన్నారు అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు ఎమ్మెల్యే ను ఘనంగా సన్మానించి దేవాలయం అభివృద్ధి పై అభిప్రాయాలను తెలియజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు భక్తులు పాల్గొన్నారు.

## లాకప్ హింసపై విచారణ కమిషన్ వేయాలి - ఐ ఎల్ పి ఏ డిమాండ్




**క్రైమ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు జూన్ 21**

ఆంధ్రప్రదేశ్ లో పోలీస్ లాకప్ లలో జరుగుతున్న హింసపై విచారణ కమిషన్ వేసి సంబంధిత అధికారులకు పై చట్టపరమైన శిక్షలు విధించాలని పలు ప్రజా సంఘాలు, న్యాయవాదులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్ అసోసియేషన్( ఐ ఎల్ పి ఏ) ఆధ్వర్యంలో ఒంగోలు ఎంసీఏ భవనంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి న్యాయవాది, ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ నూకతోటి రవి కుమార్ అధ్యక్షత వహించగా హైకోర్టు న్యాయవాది షేక్ కరీముల్లా పాల్గొని ప్రసంగిస్తూ విజయవాడ స్టేషన్లో బాధితుడిని చంపివేసిన ఘటనలో ఆరోపణలు ఎదుర్కొంటున్న పోలీస్ అధికారిని తక్షణ అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఓపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షుడు చావలి సుధాకర్ మాట్లాడుతూ పోలీస్ వ్యవస్థలో జవాబుదారీతనం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పిడిఎస్ యూ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్. రాజశేఖర్ మాట్లాడుతూ ఫ్రెండ్లీ పోలీసింగ్ వట్టి బూటకపు నినాదం అని, ప్రజల సమస్యలపై పోరాడే ప్రజా సంఘాలపట్ల పోలీసుల వైఖరి అత్యంత అమానవీయంగా ఉంటున్నదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మన్నం ప్రసన్నరాజు మాట్లాడుతూ పోలీస్ హింసకు అంతులేకుండా పోతున్నదని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను రక్షించాల్సిన పోలీసులే భక్షకులు కావడం శోచనీయమని లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటితోటి శోభన్ బాబు అన్నారు. ఈ సమావేశంలో న్యాయవాదులు నరేంద్ర కుమార్, నాగేశ్వరరావు, ఓ పి డి ఆర్ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్, పిడిఎస్ యూ జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్యామ్, ఎం శాంతారావు, బిల్లా శరత్ బాబు, కే.ధనరాజ్ వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రకాశం జిల్లా కాపునాడు యువజన అధ్యక్షుడిగా తోట అజయ్ కుమార్

**కల్చరల్ రిపోర్టర్, పెన్ పవర్ ఒంగోలు జూన్ 21**



ప్రకాశం జిల్లా కాపునాడు యువజన అధ్యక్షులుగా తోట అజయ్ కుమార్ ని నియమించినట్లు ఒంగోలు పార్లమెంట్ కాపునాడు పోగుల మల్లికార్జున రావు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆదివారం స్థానిక కాపునాడు కార్యాలయంలో ఒంగోలు పార్లమెంటరీ ఎగ్జిక్యూటివ్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పోగుల మల్లికార్జున రావు మాట్లాడుతూ త్వరలో మార్కాపురం జిల్లా లో ఉన్న అన్ని నియోజకవర్గాలలో అధ్యక్షులను నియమిస్తామని తెలియజేశారు. ఈ సమావేశంలో ఒంగోలు పార్లమెంటరీ జనరల్ సెక్రెటరీ దాసరి పిచ్చయ్య నాయుడు, కోశాధికారి చెంగలశెట్టి సుధాకర్, జాయింట్ సెక్రెటరీ గారా నారాయణ, ఆర్గనైజింగ్ అధ్యక్షుడు మేకల నారాయణ, మార్కాపురం జిల్లా కాపునాడు కన్వీనర్ వేలుగోలు కాశీవిశ్వనాథ్, ఒంగోలు పార్లమెంట్ మహిళ జనరల్ సెక్రెటరీ నగుబోతు నిర్మల, తదితరులు పాల్గొన్నారు.

## నారాయణస్వామి దేవస్థానంలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



**సి ఎస్ పురం, పెన్ పవర్ జూన్ 21**

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని దేవాదాయ శాఖ ఆదేశాల మేరకు ఆదివారం నారాయణస్వామి దేవస్థానం ఆవరణలో యోగా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహబాబు, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ పర్యవేక్షణలో భక్తులు వివిధ యోగాసనాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు మాట్లాడుతూ యోగా భారతీయ సంస్కృతికి ప్రతీకగా నిలిచి శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని తెలిపారు. ప్రతిరోజూ యోగాభ్యాసం చేయడం ద్వారా ఒత్తిడి తగ్గి ఆరోగ్యవంతమైన జీవనం సాధ్యమవుతుందన్నారు. ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించిన యోగా కార్యక్రమంలో భక్తులు ఉత్సాహంగా పాల్గొని యోగా ప్రాముఖ్యతను చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# శిద్ధా కు డాక్టరేట్ - ప్రకటించిన అమెరికన్ యూనివర్సిటీ

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు జూన్ 21**

ప్రముఖ గ్రానైట్ వ్యాపార, పారిశ్రామిక వేత్త,మాజీ మంత్రి , సామాజిక సేవకులు, శిద్దా రాఘవ రావు కి అమెరికాకు చెందిన ప్రఖ్యాత టాప్ లెవెల్ విద్యా సంస్థ మేరీ ల్యాండ్ యూనివర్సిటీ అరుదైన డాక్టరేట్ బిరుదు ప్రకటించింది. ప్రపంచ వ్యాప్తంగా సమాజానికి ఉత్తమ సేవలు,ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణ, బిజినెస్ మేనేజ్మెంట్ తదితర అంశాలపై విశేష సేవలు అందించినందుకు ప్రతిఫలంగా శిద్దా రాఘవ రావు సేవలు స్వయంగా గుర్తించిన మేరీ ల్యాండ్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ సోఫియా నుబాని,చాన్సలర్ డా.జాన్ ఎన్.కలరస్ సంయుక్తంగా రాఘవరావు కి డాక్టరెట్ ను ప్రకటించారు.ఈ మేరకు ఆదివారం ఒంగోలు రైస్ మిలర్స్ అసోసియేషన్ హాల్ లో జరిగిన లయన్స్ క్లబ్ నిర్వహించిన ఒక కార్యక్రమంలో డాక్టరేట్ బిరుదు అందుకున్న శిద్దా రాఘవ రావు ని అభినందిస్తూ సత్కరించారు. ఈ సందర్బంగా మాజీ మంత్రి మాట్లాడుతూ తనకి డాక్టరేట్ ప్రకటించిన యూనివర్సిటీ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియచేస్తూ తన జీవిత ప్రస్థానంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నాను అని లయన్స్ క్లబ్ ద్వారానే నాకు విశేష గుర్తింపు వచ్చింది అని అన్నారు.మానవ సేవే మాధవ సేవ అని నమ్మిన నేను ఏమి ఆశించకుండా నిస్వార్ధంగా చేసే సేవలు మనకు గుర్తింపు తెస్తాయని




అన్నారు. ముఖ్యంగా లయన్స్ క్లబ్ లో తన ప్రస్థానంలో తనకు చేదోడుగా వున్న సభ్యులకు తన కృతజ్ఞతలు అని అన్నారు.ఈ డాక్టరేట్ తనకు ఇంకా బాధ్యతలు పెంచిదని మీ అందరి సహకారంతో ఇంకా మరిన్ని సేవలు అందించడానికి తాను ఎల్లవేళలా సిద్ధంగా ఉంటానని శిద్దా తెలిపారు. డాక్టరెట్ అందుకున్న మాజీ మంత్రి శిద్దా రాఘవ రావు ను పలువురు ప్రముఖులు



అభినందిస్తూ శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ పి.ఎమ్.జె ఎఫ్.ఎమ్. ఉపేంద్ర, లయన్ అంబటి సుధాకర్ రెడ్డి,చీమకుర్తి లయన్స్ క్లబ్ సభ్యులు డా.జవహర్,లయన్ డి శాంతి,లయన్ హరి ప్రసాద రావు,లయన్ ఆర్.లక్ష్మి నారాయణ,లయన్ డా.వై.గాంధీ,లయన్ పి.విజయ కుమార్ రెడ్డి,లయన్ నామినేని మెహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం





**పొన్నలూరు పెన్ పవర్ జూన్ 21**

ప్రతి ఒక్కరూ జీవితంలో యోగాను భాగం చేసుకోవాలని ఎంపీడీవో డాక్టర్ పి సుజాత తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆటస్థల మైదాణంలో ఆదివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం ఎంపీడీవో పి సుజాత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ యోగాసనాలు, ప్రాణాయామం, ధ్యానం శరీరాన్ని సరళంగా ఉంచేందుకు, నాడీ వ్యవస్థ బలోపేతానికి ఎంతో దోహదం పడతాయని తెలిపారు. యోగ వల్ల రక్తపోటు మధు మోహం, గుండెపోటు, పక్షవాతం వంటి సమస్యలను నివారించవచ్చని అన్నారు. యోగాతో కండరాల బలపడతాయి, అధిక బరువును తగ్గించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మండవ ప్రసాద్, పల్లపోతు రమేష్ బాబు, ఎంఈఓ రవిచంద్రబాబు, ఉపాధ్యాయుడు వై వెంకటేశ్వరరావు వ్యాయామఉపాధ్యాయులు కోటేశ్వరావు వైద్యాధికారి రవి కిరణ్, భాస్కరరావు, ఏపీవో సుధాకర్, పల్లపోతు సురేంద్ర, గంధం నరసయ్య, ఆదాము, గ్రామంలోని ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సంతమాగులూరు గ్రంథాలయంలో యోగా దినోత్సవం





**పెన్ పవర్, సంతమాగులూరు, జూన్ 21**

సంతమాగులూరు శాఖా గ్రంథాలయంలో ఆదివారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బీసీ హాస్టల్ ఉద్యోగి వి. సీతారామయ్య విద్యార్థులతో యోగాసనాలు వేయించారు. యోగా వల్ల కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు. అనంతరం 'చదవడం మాకు ఇష్టం' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 16 మంది విద్యార్థులు పాల్గొని పుస్తక పఠనంపై ఆసక్తి చూపారు. గ్రంథపాలకులు బాదం విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు యోగా, క్రీడలపై దృష్టి సారించి శారీరక, మానసిక దృఢత్వం పెంపొందించుకోవాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లోనూ.. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా సంతమాగులూరు మండలంలో ఉన్న ప్రభుత్వ, పాఠశాలలో యోగా ఆసనాలు వేసి, ఆరోగ్యం పట్ల వారికున్న శ్రద్ధను చూపారు. అలాగే అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి యోగా ట్రైనర్ల పర్యవేక్షణలో సూర్యనమస్కారాలు ఇతరత్రా ఆసనాలు వేశారు.

# గొర్రెపాటి శ్రీనును కలిసిన కూటమి నాయకులు

**సి ఎస్ పురం, పెన్ పవర్ జూన్ 21**

జిల్లా జనసేన పార్టీ సీనియర్ నాయకులు గొర్రెపాటి శ్రీనును ఒంగోలులోని వారి స్వగృహం నందు ఆదివారం సింగిల్ విండో డైరెక్టర్ తోట నారాయణ మరియు ఎన్డిఏ కూటమి నాయకులు మన్నేపల్లి రవి, బోయిన రాయుడు, మన్నేపల్లి సురేష్, మన్నేపల్లి నవీన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు.



# పారిశ్రామిక అభివృద్ధి పై కలెక్టర్ రాజాబాబు ప్రత్యేక దృష్టి

### - నేడు పారిశ్రామిక వేత్తలతో ప్రత్యేక సమావేశం

### - పెట్టుబడులను ఆకర్షించడమే ప్రధాన అజెండా



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు జూన్ 21**

మానవ వనరులు, సహజ వనరులు పుష్కలంగా ఉన్న ప్రకాశం జిల్లాకు పెట్టుబడులు కూడా తరలివచ్చేందుకు సమయం ఆసన్నమైంది..! ఔను... పారిశ్రామికంగానూ ప్రకాశం జిల్లాను మరింత ముందుకు తీసుకువెళ్లేందుకు జిల్లా యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. కలెక్టర్ పి.రాజాబాబు మార్గ దర్శకత్వంలో పారిశ్రామికవేత్తలు తో సోమవారం ప్రత్యేక ' బిజినెస్ ఎలైట్ మీట్ ' జరగనుంది. ఒంగోలు నగరంలోని ఎస్.జి.వి.ఎస్. కన్వెన్షన్ సెంటర్ దీనికి వేదికకానుంది.

**ఇదీ కార్యక్రమం...!**

పారిశ్రామీకరణకు జిల్లాలో ఉన్న అవకాశాలను వివరిస్తూ పెట్టుబడిదారులను ఆహ్వానించాలని కలెక్టర్ మదిలో మెదిలిన ఆలోచనే ఈ ' బిజినెస్ ఎలైట్ మీట్ '. దీనికోసం జిల్లాతో పాటు ఇతర ప్రాంతాల్లోని ప్రముఖ పారిశ్రామికవేత్తలకు ఇప్పటికే ఆహ్వాన పత్రికలను అందించారు. ఈ ఆహ్వానాలు అందుకున్న 300 మందికిపైగా ఈ సదస్సులో పాల్గొనేందుకు అంగీకరించినట్లు అధికారులు తెలిపారు. ఈ విధంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న డెలిగేట్స్ను కన్వెన్షన్ హాలులోకి అనుమతిస్తారు. ఆహ్వానం అందుకున్న ఇతర విఐపిలకు కూడా ఈ హాల్లోకి ప్రవేశం ఉంటుంది. రిజిస్ట్రేషన్ చేసుకోని డెలిగేట్స్, అదేవిధంగా విఐపిలతో వచ్చే అనుచరుల కోసం ఈ ప్రాంగణంలో ప్రత్యేక లాంజ్ ను అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. వీరికి కన్వెన్షన్ హాలు లోకి ప్రవేశం ఉండదని, ప్రత్యేక పాసు తీసుకుని లాంజ్ లో ఉండాలని కలెక్టర్ తెలిపారు. దీంతోపాటు మీడియా లాంజ్ కూడా ఉంటుందని చెప్పారు. హాలులో జరిగే కార్యక్రమాలను ప్రత్యక్ష ప్రసారం ద్వారా బయట లాంజ్ లో ఉండేవారు వీక్షించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. సాయంత్రం ఐదు గంటల నుంచి ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని, అనంతరం డెలిగేట్స్ కు, విఐపిలకు, కార్యక్రమానికి వచ్చిన వారందరికీ డిన్నర్ ఏర్పాటు చేస్తున్నారు.

**విజన్... యాక్షన్..!..:** ఇప్పటికే ప్రత్యేక గుర్తింపు పొందిన గ్రానైట్ గనులతోపాటు రామాయపట్నం పోర్టు, బీపీసీఎల్, ఇండోసోల్ పరిశ్రమల రాక, జిందాల్ కంపెనీ ప్రతిపాదనలతో ప్రకాశం జిల్లా పారిశ్రామిక శోభను సంతరించుకుంది. వీటికి అనుబంధంగా ఆగ్జిలియరి పరిశ్రమల ఏర్పాటుకు విస్తృత అవకాశాలు ఉన్నాయి. మరోవైపు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలోనూ సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పారిశ్రామిక పార్కులను ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది. ఇక్కడ తయారైన వస్తువుల రవాణా, ఎగుమతికి అన్ని విధాలా మార్గాలు కూడా ఉన్నాయి. ఇక్కడి భౌగోళిక స్థితిగతులను, పారిశ్రామిక పెట్టుబడులకు ఉన్న అవకాశాలను అధ్యయనం చేసిన కలెక్టర్, పారిశ్రామికాభివృద్ధిపరంగా ప్రకాశం జిల్లాను మరింత ఉన్నత స్థాయికి తీసుకువెళ్లాలని నిర్ణయించారు. ఆయన ఆలోచనకు కార్యరూపమే ఈ పెట్టుబడుదారుల సదస్సు..!

# ఎవడు ఇబ్బంది పెడతాడో వాడికి రఫ్ఫా రఫ్ఫా తప్పదు

### -వైస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్

**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ జూన్ 21**

నియోజకవర్గంలో వైస్సార్సీపీ పార్టీకి, పార్టీ శ్రేణులకు ఎవరు ఇబ్బంది పెడతారో వాడికి రఫ్ఫా రఫ్ఫా తప్పదని, జగనన్న అభిమానులు అంత గమమిస్తున్నారని రాష్ట్ర వైస్సార్సీపీ అధికార ప్రతినిధి, ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో జరిగిన బూత్ లెవల్ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొందరు వైస్సార్సీపీ అభివృద్ధి కోసం పాటు పడుతున్నవారిని ఇబ్బంది పెడుతున్నారని మూడు సంవత్సరాలు పార్టీ కార్యక్రమాలలో తిరగనియకుండా కష్టపెట్టాలని చూస్తున్నారని తస్మాత్ జాగ్రత్త అన్ని ఘాటుగా విమర్శించారు. గతంలో తమ ప్రభుత్వంలో కులం, మతం, వర్గం, పార్టీ చూడకుండా అందరికి సంక్షేమ పథకాలు అందించామని అన్నారు. కూటమి ప్రభుత్వంలో 70ఏళ్ళు దాటినవారికి కూడా నేటికీ పెన్షన్లు ఇవ్వలేదని, రెండేళ్లు దాటిన ఇంటి స్థలం లేదు, పెన్షన్ లేదు ఈ ప్రభుత్వానికి ఏ మాయరోగం వచ్చిందో అని విమర్శించారు. రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయం, అవినీతి, అక్రమాలపై ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారని, అక్రమ కేసులకు భయపడి ప్రశ్నించడానికి బయపడతమా అని అన్నారు.ఓ యువకుడిని పోలీసులే చంపి శవాన్ని మాయం చేసారని రాష్ట్రంలో ప్రభుత్వ హత్యలే ఎక్కువని అన్నారు.ప్రస్తుతం యస్ ఐ ఆర్ ప్రక్రియలో ప్రతి ఒక్కరు తమ ఓటును భద్ర పరచుకోవాలని, రెండు చోట్ల ఓటు ఉంటే ఒక చోట ఉండేలా చూసుకోవాలని, కొత్త ఓట్లను చేర్చు కోవాలని, ఉద్యోగ రీత్యా




వివిధ ప్రాంతంలో ఉన్న వారు వారి ఓట్లను ఒకచోట సరి చేసుకోవాలన్నారు. ఓట్ల ప్రక్రియను కుట్ర బుద్దితో మోసం చేసి బిజెపి గెలవని చోట కూడా బిజెపి గెలిచిందని, కమ్యూనిస్ట్ కంచుకోటాలో బిజెపి గెలవడం ఏమిటని అన్నారు. వైసీపీ ఓట్లు తొలగించేందుకు టీడీపీ కుట్ర రచన చేస్తుందని,జగనన్న సైనికులు యస్ఐఆర్ ప్రక్రియలో విజయవంతంగా పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రములో మండల పార్టీ అధ్యక్షులు ఏకుల ముసలారెడ్డి,కోపర్తి ఓబులరెడ్డి, సింగా ప్రసాద్,వెంకటేశ్వరరెడ్డి, ఒంగోలు సుబ్బారెడ్డి, అరుణబాయి,తదితరులు పాల్గొన్నారు.

# బాలల మనసులపై స్వామి సత్యాత్మానంద చెరగని ముద్ర

### - శ్రీగిరి చిన్మయ బాల విహార్ తరగతులకు కొత్త రూపు

**కల్చరల్ రిపోర్టర్, పెన్ పవర్ ఒంగోలు జూన్ 21**


చిన్మయ మిషన్ నిర్వాహకులు స్వామి సత్యాత్మానంద ఆదివారం శ్రీగిరి చిన్మయ బాల విహార్ శిక్షణా తరగతులలో తన వినూత్న బోధనా శైలితో విద్యార్థుల మనసులపై చెరగని ముద్ర వేశారు. ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్దేశ్వరి పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం చిన్మయ మిషన్ తోడ్పాటుతో ప్రతి ఆదివారం శ్రీగిరి గో క్షేత్ర భవన్ లో నిర్వహిస్తున్న శ్రీగిరి చిన్మయ బాల విహార్ శిక్షణా తరగతులకు హాజరైన విద్యార్థులకు చిన్మయ మిషన్ నిర్వాహకులు సత్యాత్మానంద తన వినూత్న బోధనా శైలితో విద్యార్థులు తమంతట తామే ఉచ్చారణ దోషాలను



గమనించి సవరించుకునేలా , అన్వయక్రమాన్ని గుర్తుంచుకొని తిరిగి చెప్ప గలిగేలా చేసారు. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, శ్రీగిరి దేవస్థానం ఉత్తర అమెరికా ప్రతినిధి డాక్టర్ ఆలూరు శ్రీనివాస చరణ్ రాజీవ్, ఆలూరు జై శంకర్ తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు. అమెరికాలో చిన్మయ మిషన్ వంటి సంస్థలు బాలలకు నైతిక విలువలతో కూడిన శిక్షణను అందించడం ఆధ్యాత్మిక మార్గంలో పురోగమించేలా చూడడం గమనించిన తరువాత ఒంగోలులో కూడా అటువంటి శిక్షణా కార్యక్రమాన్ని చేపడితే బాగుంటుందనే ఆలోచనతో చిన్మయ మిషన్ తోడ్పాటుతో శ్రీగిరి చిన్మయ బాల విహార్ శిక్షణా తరగతులకు శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు. పాఠశాలల విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# వైభవంగా రేణుకమ్మ కొలుపులు





**పెన్ పవర్, సంతమాగులూరు, జూన్ 21**

కుందుర్రు గ్రామంలో రజకుల కులదైవమైన రేణుకమ్మ తల్లి కొలుపుల జాతర ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. 18 ఏళ్ళ తర్వాత జరుగుతున్న కొలుపులు కావడంతో రజక కుటుంబ సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొని కాయకర్పూరం సమర్పించారు. మహిళలు పొంగళ్లు వండి బోనాలు పెట్టారు. ఈ సందర్బంగా ఆలర కమిటీ వారు భక్తులకు అన్నదానం చేశారు. అదేవిధంగా కుల పెద్దలు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.

# యోగాతో రోగం దూరం

### ప్రతిరోజు యోగాకు కొంత సమయం కేటాయించాలి

### జిల్లా కలెక్టర్ విజయ సునీత, ఎమ్మెల్యే కందుల





**మార్కాపురం పెన్ పవర్ జూన్ 21**

ప్రపంచ యోగ దినోత్సవం సందర్భంగా మార్కాపురం పట్టణంలోని ఎస్వీకేపీ మైదానంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ .విజయ సునీత, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు, ఇతర జిల్లా అధికారులు, వేలాది విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రతిరోజు యోగ చేయడానికి ఒక గంట కేటాయించాలని తెలిపారు. యోగా ద్వారా మానసిక ప్రశాంతత, శరీరం కూడా ఫిట్ గా ఉంటుందని, యోగ ఒక జీవన విధానం అని అన్నారు. యోగ అనేది భారతదేశంలోని పుట్టి ఇప్పుడు విశ్వవ్యాప్తంగా వ్యాపించిందని పేర్కొన్నారు. విద్యార్థులు తప్పనిసరిగా ప్రతిరోజు యోగ చేస్తే మానసికంగా ఉత్తేజితులై శారీరకంగా దృఢంగా ఉండి ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని అన్నారు.

# యోగా, ధ్యానంతో సంపూర్ణ ఆరోగ్యం

**-ప్రస్తుత జీవన విధానంలో, తప్పక అలవాటు చేసుకోండి -ఇంటూరి నాగేశ్వరరావు పిలుపు**

**-కందుకూరులో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు**

**-హాజరైన సబ్ కలెక్టర్ హిమవంశీ, మున్సిపల్ కమీషనర్ అనూష -ఆసనాలు వేసిన అధికారులు, నేతలు, విద్యార్థులు**





**కందుకూరు పెన్ పవర్, జూన్ 21:**
ప్రస్తుత ఉరుకుల పరుగుల జీవితంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ఎంతో ముఖ్యమని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. ప్రతి ఒక్కరూ యోగా, ధ్యానం అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా కందుకూరులోని పామూరు బస్టాండులో యోగాంధ్ర - 2026 కార్యక్రమాన్ని ఆదివారం ఉదయం నిర్వహించారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావుతోపాటు సబ్ కలెక్టర్ దామెర హిమవంశీ, మున్సిపల్ కమిషనర్ అనూష హాజరయ్యారు. కూటమి పార్టీల నేతలు, కార్యకర్తలు, అధికారులు, వివిధ పాఠశాలల విద్యార్థులు యోగాసనాలు వేశారు.

ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ బాధ్యతలు చేపట్టాక, అంతర్జాతీయ స్థాయిలో యోగాకు ప్రాముఖ్యత పెరిగిందని అన్నారు. ప్రస్తుతం ఒడిదుడుకుల జీవన విధానంలో యోగాసనాలు, ధ్యానం, వ్యాయామాల ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. డాక్టర్లు కూడా వీటికి ప్రాధాన్యత ఇస్తున్న విషయాన్ని అందరూ గమనించాలని నాగేశ్వరరావు సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 75 ఏళ్ల వయసులో ఆరోగ్యంగా ఉన్నారంటే అందుకు కారణం ఇలాంటి పద్ధతులే కారణమని ఎమ్మెల్యే అన్నారు. ఉత్సాహంగా పాల్గొని యోగా దినోత్సవాన్ని జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

యోగా ద్వారా శారీరక, మానసిక ప్రశాంతత కలుగుతుందని, క్రమం తప్పకుండా ఆసనాలు వేస్తుంటే, ఆరోగ్యపరంగా మార్పులను స్వయంగా చూడవచ్చని సబ్ కలెక్టర్ దామెర హిమవంశీ అన్నారు. మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ప్రతి సచివాలయం పరిధిలో యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించినట్లు కమీషనర్ అనూష తెలిపారు.

కార్యక్రమంలో నియోజకవర్గ బీజేపీ అధ్యక్షుడు ఘట్టమనేని హరిబాబు, పట్టణ టీడీపీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, బీజేపీ నాయకులు వరప్రసాదరావు, టీడీపీ నాయకులు ఉప్పుటూరి శ్రీనివాసరావు, చిలకపాటి మధుబాబు, చదలవాడ కొండయ్య, బెజవాడ ప్రసాద్, ఉన్నం కొండలరావు, షేక్ రూబీ, షేక్ రఫీ, షేక్ మున్నా, చుండూరి శ్రీను, కల్లూరి శైలజ, పువ్వాడి మౌనిక, కొత్తూరి వెంకట సుధాకర్, గడ్డం మాలకొండయ్య, అత్తంటి శ్రీహరినాయుడు, దామా రాంబాబు, ముచ్చు వేణు, పొన్నగంటి వెంకట్రావు, స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నూతన వస్త్రాలంకరణ వేడుకలో డాక్టర్ అశోక్ కుమార్



**పెన్ పవర్, సంతమాగులూరు, జూన్ 21**
సంతమాగులూరు మండలం ఏల్చూరు గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవరపల్లి లక్ష్మారెడ్డి గారి మనవడు, మనవరాలి నూతన వస్త్రాలంకరణ వేడుక హైదరాబాద్‌లోని శుభం ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ చిన్నారులు లాస్య నిత్యారెడ్డి, కృష్ణవర్ధన్ రెడ్డిలను ఆశీర్వదించి వారి ఉజ్వల భవిష్యత్తును ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను అభినందించిన ఆయన చిన్నారులు విద్య, సంస్కారాలలో ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, పార్టీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే చర్యలు తప్పవు

**ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎం జయరావ**



**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 21**
బహిరంగ మరియు పబ్లిక్ ప్రదేశాలలో మద్యం సేవిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని గిద్దలూరు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎం జయరావు హెచ్చరించారు. ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు ఆదివారం మండల పరిధిలో ఎక్సైజ్ సిబ్బంది ప్రత్యేక నిఘా చేపట్టారు. ఈ దాడుల్లో భాగంగా గిద్దలూరు మండల పరిధిలోని పలు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ పట్టుబడిన ముగ్గురు వ్యక్తులను ఎక్సైజ్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. వారిపై నిబంధనల ప్రకారం కేసులు నమోదు చేసినట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు. ఈ ప్రత్యేక దాడుల్లో ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ కెవి జాన్సన్ లతో పాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ జయరావు మాట్లాడుతూ, పబ్లిక్ ప్రదేశాల్లో మద్యం సేవించడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. మద్యం సేవించాలనుకునే వారు కేవలం ప్రభుత్వం అనుమతించిన ప్రదేశాలలో మాత్రమే సేవించాలని సూచించారు.అలా కాకుండా నిబంధనలు ఉల్లంఘించి రోడ్లపై, బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగుతూ కనిపిస్తే ఉపేక్షించేది లేదని, అలాంటి వారిపై కచ్చితంగా కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## యోగ మానసిక ప్రశాంతతకు దోహదం

**-సీనియర్ సివిల్ జడ్జి కె.కె.వి. బులికృష్ణ**

**కందుకూరు పెన్ పవర్, జూన్ 21**
యోగ సాధన శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతతను పెంపొందించేందుకు ఎంతో దోహదపడుతుందని కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవాధికార కమిటీ చైర్మన్ కె.కె.వి. బులికృష్ణ అన్నారు. అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా ఆదివారం ఉదయం కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణంలో యోగ గురువు బి.వి. రమణ పర్యవేక్షణలో యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది కలిసి వివిధ యోగాసనాలు వేశారు.ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి కె.కె.వి. బులికృష్ణ మాట్లాడుతూ, యోగను ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. యోగ ద్వారా శారీరక దృఢత్వం, మానసిక ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి డి. దుర్గా కళ్యాణి, అదనపు మున్సిఫ్ మేజిస్ట్రేట్ ఎల్. అన్నపూర్ణశ్రీ, కందుకూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వలేటి శ్రీధర్ నాయుడు, సీనియర్, జూనియర్ మరియు మహిళా న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. యోగ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడగా, పాల్గొన్న వారందరూ యోగ సాధన ప్రాముఖ్యతను గుర్తుచేసుకున్నారు.



## కేంద్ర సంక్షేమ పథకాలతో రైతులు, గిరిజనులకు అండగా కేంద్ర ప్రభుత్వం

- కాఫీ బోర్డ్ డైరెక్టర్ జైతి ప్రభాకర్, గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చల్లంగి అచ్యుత్



**గూడెంకొత్తవీధి,పెన్ పవర్,జూన్ 21:** రైతుల సంక్షేమం, గిరిజనుల అభ్యున్నతి, రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని కాఫీ బోర్డ్ డైరెక్టర్ జైతి ప్రభాకర్, గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చల్లంగి అచ్యుత్ పేర్కొన్నారు.ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం ద్వారా ప్రతి సంవత్సరం అర్హులైన రైతులకు రూ.6 వేల ఆర్థిక సాయాన్ని అందిస్తోందన్నారు. అలాగే ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన ద్వారా పంట నష్టపోయిన రైతులకు బీమా సౌకర్యం కల్పిస్తోందని తెలిపారు.వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడానికి సాయిల్ హెల్త్ కార్డు, పీఎం కృషి సించాయీ యోజన, కిసాన్ క్రెడిట్ కార్డు వంటి పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. రైతులు ఆధునిక సాగు పద్ధతులను అవలంబించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తోందని వివరించారు.గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, గిరిజన విద్య, ఆరోగ్యం, ఉపాధి రంగాల అభివృద్ధికి అనేక పథకాలను అమలు చేస్తోందన్నారు.రాష్ట్ర అభివృద్ధికి రహదారులు, మౌలిక సదుపాయాలు, విద్య, వైద్య రంగాలకు కేంద్ర ప్రభుత్వం విశేష సహకారం అందిస్తోందని వారు తెలిపారు. పీఎం జన్మన్ పథకం ద్వారా గృహాలు లేని ఆదివాసి గిరిజనులకు గృహాలు మంజూరు చేస్తుందని, మారుమూల గ్రామాలకు సైతం రహదారులు నిర్మిస్తుందని , కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జైతి ప్రభాకర్, చల్లంగి అచ్యుత్ కోరారు.

## ఉద్యాన కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ యోగ దినోత్సవం



**కందుకూరు పెన్ పవర్, జూన్ 21**
డా. వై.ఎస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయం పరిధిలోని ఉద్యాన కళాశాల, చినలాటరిపిలో 12వ అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం కళాశాల అసోసియేట్ డీన్ డా. వి. విజయ భాస్కర్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ ఏడాది అంతర్జాతీయ యోగ దినోత్సవం అధికారిక థీమ్ యోగ ద్వారా ఆరోగ్యకరమైన వృద్ధాప్యం గా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన యోగ, ధ్యాన గురువు టి. శ్రీరామచంద్ర మూర్తి విద్యార్థులకు యోగ, ప్రాణాయామం, ధ్యానం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం విద్యార్థులు, సిబ్బందికి వివిధ యోగాసనాలు, ప్రాణాయామం, ధ్యాన విధానాల్లో శిక్షణ అందించారు. ఈ సందర్భంగా అసోసియేట్ డీన్ డా. వి. విజయ భాస్కర్ మాట్లాడుతూ, ఆరోగ్యకరమైన వృద్ధాప్యానికి యోగ సమగ్ర మార్గమని అన్నారు. యోగ సాధన ద్వారా శారీరక ఆరోగ్యం, మానసిక స్థైర్యం మెరుగుపడటంతో పాటు నాణ్యమైన జీవితం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. యోగ గురువు టి. శ్రీరామచంద్ర మూర్తి మాట్లాడుతూ, రోజువారీ జీవితంలో యోగ, ప్రాణాయామాన్ని భాగం చేసుకోవడం ద్వారా ఒత్తిడి తగ్గి, ఏకాగ్రత పెరిగి, ఆరోగ్యకరమైన జీవనశైలి అలవడుతుందని తెలిపారు.ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ప్రొఫెసర్ డా. ఆర్.వి. సుజాత, విద్యార్థి వ్యవహారాల అధికారి అసిస్టెంట్ ప్రొఫెసర్ ఇఆర్. కె. మనోజ్ఞ, ఫిజికల్ డైరెక్టర్ డా. ఎన్. అవులయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.యోగ దినోత్సవాన్ని పురస్కరించుకుని యోగను కేవలం ఒక రోజు కార్యక్రమంగా కాకుండా ప్రతి ఒక్కరూ తమ నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. యోగ సాధనపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని అభిప్రాయపడ్డారు.



## భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో యోగా దినోత్సవ వేడుకలు



- ముఖ్య అతిథిగా పాల్గొన్న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్
- బీజేపీ జిల్లా అధ్యక్షులు పరశురామరాజు

**విశాఖ తూర్పు,పెన్ పవర్, జూన్ 21:**యోగం భారతదేశం ప్రపంచానికి అందించిన అమూల్యమైన కానుకని పీవీఎన్ మాధవ్ అన్నారు.
స్వర్ణ భారతి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.
ప్రపంచమంతా యోగమయం కావాలనే మహోన్నత సంకల్పంతో గౌరవనీయ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జూన్ 21ను అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రపంచ వేదికపై స్థాపించారని అన్నారు. నేడు ప్రపంచంలోని వందలాది దేశాలు యోగాను స్వీకరించి ఆరోగ్యవంతమైన జీవన విధానంగా అనుసరిస్తుండటం భారతదేశానికి గర్వకారణమని పేర్కొన్నారు.
యోగం అనేది కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాదని, మనసు, శరీరం మరియు ప్రకృతిని అనుసంధానించే జీవన విధానమని తెలిపారు. సమతుల్యత, క్రమశిక్షణ, మానసిక ప్రశాంతత మరియు ఆరోగ్యాన్ని అందించే గొప్ప సాధన యోగమని చెప్పారు.
భారతీయ సంస్కృతి ప్రపంచానికి అందించిన “వసుధైవ కుటుంబకం” అనే సందేశాన్ని ప్రధాని నరేంద్ర మోదీ గారు ప్రపంచ వేదికపై మరింత బలంగా చాటిచెప్పారని పేర్కొన్నారు. జీ-20 సదస్సులో “వన్ ఎర్త్ -- వన్ ఫ్యామిలీ -- వన్ ఫ్యూచర్” అనే నినాదం ద్వారా ప్రపంచమంతా ఒకే కుటుంబమనే భారతీయ తత్వాన్ని ప్రపంచానికి పరిచయం చేశారని తెలిపారు.
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని “యోగా ఆంధ్ర”గా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో యోగాను గ్రామ స్థాయి వరకు తీసుకెళ్తున్నారని అభినందించారు. గ్రామ సచివాలయాల ద్వారా ప్రతి గ్రామానికి యోగా కార్యక్రమాలను విస్తరించడం అభినందనీయమని అన్నారు. విజయవాడలో బాబా రామ్‌దేవ్ గారి ఆధ్వర్యంలో వేలాది మంది పాల్గొన్న యోగా కార్యక్రమం రాష్ట్రంలో యోగా పట్ల పెరుగుతున్న చైతన్యానికి నిదర్శనమని పేర్కొన్నారు.
యోగం భారతదేశం ప్రపంచానికి అందించిన “అమృత భాండం” అని, దీనిపై ఎటువంటి మేధో సంపత్తి హక్కులు ప్రకటించకుండా సమస్త మానవాళి శ్రేయస్సు కోసం భారతదేశం అందుబాటులో ఉంచిందని తెలిపారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని పీవీఎన్ మాధవ్ గారు పిలుపునిచ్చారు.

## భారీగా అక్రమ గంజాయి పట్టివేతు- ముగ్గురు నిందితులను అరెస్టు చేసిన పోలీసులు.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూన్ 21.**అల్లూరి జిల్లా ముంచంగిపుట్టు మండలంలో నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో పోలీసులు భారీ ఆపరేషన్ చేపట్టి సుమారు 11వందల కిలోల అక్రమ గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురు గంజాయి నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు 5 కోట్ల 62 లక్షలు ఉంటుందని అధికారులు నిర్ధారించారు. విశ్వాసనీయ సమాచారం మేరకు ఏపీ 39 డబ్ల్యూఎం 0105 గల తెలుపు రంగు మహేంద్ర బొలెరో మ్యాక్స్ పిక్ అప్ వాహనంలో ముంచంగిపుట్టు మీదుగా జైపూర్ కు తరలిస్తున్నారన్న సమాచారంతో పట్టుకున్నారు. పట్టుబడిన వారిలో వంతాల గోపాల్, పనసపుట్టు గ్రామము, ముంచంగిపుట్టు మండలం, అల్లూరి జిల్లా. కిలో అనంతరం, పనస గ్రామము, ముంచంగిపుట్టు మండలం అల్లూరి జిల్లా. పురుషోత్తం కర్ర, గోవిందపల్లి, మల్కన్గిరి జిల్లా ఒడిస్సా వారిగా అధికారులు పేర్కొన్నారు. ఎన్నిసార్లు అక్రమ రవాణాను అడ్డుకున్న ఇలాంటి ఘటనలు పునరావృతం అవుతుండడంతో పోలీసులు సీరియస్ అయ్యారు. గంజాయి డ్రగ్స్ నిషేధమని, అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



# డి జె ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 5 వ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్

### టాలెంట్ టెస్ట్ లో ఎంపికయ్యే వందమంది విద్యార్థుల చదువుకు అయ్యే మొత్తం ఖర్చును తామే భరిస్తామని ఎమ్మెల్యే దామచర్ల వెల్లడి

**కలెక్టరేట్ పెన్ పవర్, ఒంగోలు జూన్ 21**

డీజేఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 5వ తరగతి చదువుకుని 6వ తరగతిలో ప్రవేశించే విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించిన టాలెంట్ టెస్ట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన తొలి 100 మంది విద్యార్థులకు 10వ తరగతి వరకు చదువుకు అయ్యే ఖర్చు మొత్తం ట్రస్ట్ భరిస్తుందని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు పేర్కొన్నారు. ఒంగోలు నగరంలోని సౌత్ బైపాస్ రోడ్డు లోని హర్షిణి కాలేజి నందు శాసనసభ్యులు కుమార్తెలు డిజేఆర్ ట్రస్ట్ నిర్వాహకులు దామచర్ల అనిషా లక్ష్మి, దామచర్ల తనూజ లక్ష్మి ఆధ్వర్యంలో వరసగా 2వ సంవత్సరం కూడా 5వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న టాలెంట్ టెస్ట్ దామచర్ల నాగసత్య లత తో కలిసి పరీక్ష కేంద్రంను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులను ఉద్దేశించి జనార్దన్ మాట్లాడుతూ 2025 ఏడాది ఎంపికైన 100 మంది విద్యార్థిని విద్యార్థులకు ట్రస్ట్ ద్వారా పూర్తిగా అన్ని ఖర్చులతో చదివించడం జరుగుతుందని




తెలిపారు. 2026 ఏడాది కూడా 100 మంది విద్యార్థులకు డీజేఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వారి చదువుకు అయ్యే పూర్తి ఖర్చు ట్రస్ట్ భరించడం జరుగుతుందని తెలియజేశారు. తల్లితండ్రులు కూడా పిల్లల విషయాలలో



శ్రద్ధ వహించి పిల్లలను బాగా చదివించాలని ఆ చదువే రేపటికి వారికి ఆస్తి అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ హర్షిణీ విద్యాసంస్థల చైర్మన్ గోరంట్ల రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## యోగా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న అట్లూరి రామకృష్ణంరాజు




**సి ఎస్ పురం, పెన్ పవర్ జూన్ 21**

మండలంలోని పెద్దరాజుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రపంచ యోగా దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు అట్లూరి రామకృష్ణంరాజు, దర్శి ఆదినారాయణ పాల్గొని విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి వివిధ యోగాసనాలు నిర్వహించారు.

## నాగార్జున లో యోగా దినోత్సవం




**కందుకూరు పెన్ పవర్, జూన్ 21:**

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నాగార్జున ఇంగ్లీష్ మీడియం స్కూల్లో యోగా దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ వి. షాలిని రెడ్డి పాల్గొని మాట్లాడుతూ యోగ జీవితంలో ఒక భాగం కావాలని, యోగా వలన ఒత్తిడి,ఆందోళనలు అధిగమించవచ్చని,ప్రశాంత జీవన విధానానికి యోగ ఎంతో తోడ్పడుతుందని తెలిపారు. భారతీయ జీవన సాంప్రదాయంలో యోగా ఎంతో ప్రాముఖ్యమైనదని విద్యార్థులు, ఉపాధ్యాయులు యోగా వలన మనో స్థిరత్వాన్ని సాధించవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు శివ యాజమాన్యం వి.మర్రెడ్డి,కరణం శ్రీనివాసరావు,ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

### నాన్ ఎక్స్ ప్రెస్ వే క్యూబ్ హైవే ఆధ్వర్యంలో ఘనంగా యోగా దినోత్సవం






**పెన్ పవర్, సంతమాగులూరు, జూన్ 21**

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని అద్దంకి టూ నార్కట్‌పల్లి రహదారిపై నాన్ ఎక్స్‌ప్రెస్‌వేగా క్యూబ్ హైవే కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహణలో ఉన్న స్వర్గీయ కాసు బ్రహ్మానందరెడ్డి హైవే పరిధిలో ఆదివారం యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పుట్టవారిపాలెం టోల్‌గేట్ వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై యూనిట్ మేనేజర్, యోగాసనాల్లో నిష్ణాతులైన చిరంజీవి సంస్థ సిబ్బందితో వివిధ యోగాసనాలు చేయించి వాటి ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి యోగాసనానికి ప్రత్యేకమైన ఆరోగ్య ప్రయోజనం ఉంటుందని, నిత్యజీవితంలో యోగాను భాగం చేసుకోవడం ద్వారా శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యాలను సమతుల్యంగా కాపాడుకోవచ్చని అన్నారు. ఆధునిక జీవనశైలిలో పెరుగుతున్న ఒత్తిడి, ఆందోళన, నిద్రలేమి, రక్తపోటు, మధుమేహం వంటి సమస్యలను నియంత్రించడంలో యోగా కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. యోగా కేవలం వ్యాయామం మాత్రమే కాదని, శరీరం--మనస్సు--శ్వాస మధ్య సమన్వయాన్ని పెంపొందించే సమగ్ర జీవన విధానమని పేర్కొన్నారు. ప్రతిరోజూ కొంత సమయం యోగాసనాలు, ప్రాణాయామం, ధ్యానానికి కేటాయిస్తే ఏకాగ్రత పెరగడంతో పాటు రోగనిరోధక శక్తి బలోపేతం అవుతుందని, సంపూర్ణ ఆరోగ్యానికి యోగా అత్యంత ప్రభావవంతమైన సాధనమని వివరించారు. కార్యక్రమంలో సంస్థ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని యోగాసనాలు అభ్యసించారు.

## గుండవరపు సుబ్బారావు గీతాలు నిజ జీవిత సత్యాలు

### - గుండవరపు సుబ్బారావు రచనలు' పుస్తక ఆవిష్కరణ



**కల్చరల్ రిపోర్టర్, పెన్ పవర్ ఒంగోలు జూన్ 21**

ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి ప్రచురించిన అభ్యుదయ కవి, ఎన్నో సినిమాలకు చైతన్య గీతాలను రచించిన గుండవరపు వారి 'గుండవరపు సుబ్బారావు రచనలు' అనే పుస్తకాన్ని స్థానిక రంగాభవన్ లో ఆదివారం సాయంత్రం డా.గుండవరపు రాఘవ చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించారు.సభకు నాగభైరవ సాహిత్యపీఠం అధ్యక్షులు కళారత్న డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ అధ్యక్షత వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో అన్న నల్లూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సుబ్బారావు రచనలన్నీ అభ్యుదయ భావాలతో నిండి ప్రజలను ఆకట్టుకొని, ఆలోచింపజేసాయని ఆ దిశగా అందరూ ప్రయత్నం చేయాలని కోరారు. ముఖ్య అతిథిగా హాజరైన ఈదర హరిబాబు మాట్లాడుతూ సమాజాన్ని ప్రభావితం చేసే గీతాలను రచించిన సుబ్బారావు ప్రజా జీవితంలో కలకాలం నిలిచి పోతారని తెలిపారు. నరసం రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు తేళ్ళ అరుణ సుబ్బారావు రచించిన గేయాలను గురించి వివరణాత్మక సమాచారాన్ని అందించి చక్కటి సమీక్షను చేశారు. మండవ మురళీకృష్ణ, డా.నూనె అంకమ్మరావు అతిథులుగా విచ్చేసి సుబ్బారావు గొప్పతనాన్ని గురించి సవివరంగా తెలియజేశారు. సభలో గుండవరపు సుబ్బారావు రాసిన పాటలను పాడి శ్రోతలను అలరించారు. సభకు ముందు కె.బాలకోటయ్య నిర్వహణలో చందూ డ్యాన్స్ అకాడమీ బాలికలు చేసిన నృత్యాలు సభికులను విశేషంగా ఆకట్టుకున్నాయి.నరసం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సింహాద్రి జ్యోతిర్మయి సభా ఆహ్వానం పలికారు.ఈ కార్యక్రమం లో కవులు, రచయితలు, కళాకారులు పాల్గొన్నారు.

## ఘనంగా స్కందపురి పెయింట్ వర్కర్స్ 6వ వార్షికోత్సవ వేడుకలు

**కందుకూరు పెన్ పవర్, జూన్ 21**

పట్టణంలో ఏఐటీయూసీ అనుబంధ స్కందపురి పెయింట్ వర్కర్స్ యూనియన్ 6వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా స్థానిక కోటారెడ్డి నగర్ లో ఉన్న స్కందపురి పెయింట్ వర్కర్స్ యూనియన్ కార్యాలయం వద్ద యూనియన్ అధ్యక్షులు జమ్మలమడుగు రవి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ జరిగింది అనంతరం యూనియన్ కార్యాలయం వద్ద నుండి పోస్ట్ ఆఫీస్ సెంటర్ ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్దకు బైక్ ర్యాలీ నిర్వహించారు అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ పాల్గొని మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కార మార్గంలో ఏఐటియుసి ముందుంటుందని ఆయన అన్నారు. పెయింట్ కార్మికులు అనునిత్యం శ్రమిస్తున్న వారి ఆర్థిక స్థితిగతులను మెరుగుపరుచుకోలేకపోతున్నారని వారిని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన అన్నారు. ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి ఎర్రంశెట్టి ఆనందమోహన్ మాట్లాడుతూ పెయింట్ వర్కర్స్ యూనియన్ ఆరు సంవత్సరాలుగా ఏ ఒక్క సభ్యుని క6 ఆపద వచ్చిన




ముందుండి వారిని ఆదుకోవడంలో ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకొని ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలబడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐయుటిసి అనుబంధ స్కందపురి పెయింట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు రవి, ప్రధాన కార్యదర్శి కంకణాల చిన్న బ్రహ్మయ్య, కోశాధికారి నాగరాజు, యూనియన్ ఉపాధ్యక్షులు కార్యదర్శులు విద్యార్థులు పాల్గొన్నారు.మెట్రా శీను, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల కుటుంబాలను ఆదుకుంటాం

### - ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు

### చెరువు కొమ్ముపాలెం నీటి కుంటలో పడి మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే



**కల్చరల్ రిపోర్టర్, పెన్ పవర్ ఒంగోలు జూన్ 21**

నీటి కుంటలో పడి ప్రమాదవశాత్తు మృతి చెందిన చిన్నారుల కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వ సహాయంతో పాటు వ్యక్తిగతంగా తను కూడా ఆర్థిక తోడ్పాటు అందిస్తానని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు అన్నారు. చెరువు కొమ్ము పాలెం లో ఇటీవల ప్రమాదవశాత్తు నీటి కుంటలో పడి మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలను ఆయన పరామర్శించారు అమెరికాలో ఉన్నందున సమయానికి రాలేకపోయానని వారికి వివరించారు. ప్రమాదం జరిగిందని సమాచారం తెలుసుకున్న వెంటనే అధికారులను అప్రమత్తం చేసి, పార్టీ శ్రేణులు ద్వారా ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలుసుకున్నానని వారికి వివరించారు. ఇది చాలా విషాదకరమైన సంఘటన అని, ధైర్యంగా ఉండాలని విద్యార్థుల తల్లిదండ్రులకు ఆయన ఓదార్చారు. కరోడ సుశాంత్ తల్లిదండ్రులను పరామర్శించి వారి కుమార్తెకు డీజే ఆర్ ట్రస్ట్ ద్వారా పదవ తరగతి వరకు చదివించే బాధ్యత తీసుకుంటానని వారికి భరోసా ఇచ్చారు. ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గం పరిశీలపలు ఇనకొండ సుబ్రహ్మణ్యం, ఈ కార్యక్రమంలో ఒంగోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు రాచగర్ల వెంకట్రావు, టిడిపి నగర అధ్యక్షులు బండారు మదన్, డివిజన్ టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## ఆక్స్ ఫర్డ్ లో ఘనంగా యోగా దినోత్సవం





**కందుకూరు పెన్ పవర్, జూన్ 21**

స్థానిక బి.ఆర్.ఆక్స్ ఫర్డ్ పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బి.ఆర్.ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు,డైరెక్టర్లు జి.బాల భాస్కరరావు, బి.నరేంద్ర బాబు హాజరయ్యారు.ఈ సందర్భంగా విద్యాసంస్థల డైరెక్టర్లు జి.బాల భాస్కరరావు, బి.నరేంద్ర బాబు లు స్వయంగా విద్యార్థులతో కలిసి వివిధ రకాల యోగాసనాలు వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ యోగాను తమ దినచర్యలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. యోగా ద్వారా మానసిక ప్రశాంతత, శారీరక దృఢత్వం లభిస్తుందని, నిత్యం ఆసనాలు వేయడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు.కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో యోగాకు ఉన్న విశిష్టతను, ప్రపంచవ్యాప్తంగా దానికి లభిస్తున్న గుర్తింపును కొనియాడారు. విద్యార్థి దశ నుంచే యోగాను అలవాటు చేసుకోవడం వల్ల జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెరుగుతాయని, ఒత్తిడి లేని విద్యాభ్యాసానికి ఇది ఎంతగానో దోహదపడుతుందని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు.

## దర్శి పోలీస్ స్టేషన్ ఆవరణలో నేడు

### ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం - జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు




**క్రైమ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు జూన్ 21**

ప్రకాశం జిల్లా దర్శి పోలీస్ స్టేషన్ ఆవరణలో నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు నిర్వహించబడుతుందన్నారు. ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో స్పష్టంగా రాసి అందజేయాలని సూచించారు. ప్రజల నుంచి అందిన ఫిర్యాదులు, వినతులను పరిశీలించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com